జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 16 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 289 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

- స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- ఛార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు
- అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు సూచన
- 2023 నవంబరులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

# చివరికి కోడే గెలిచింది

- 3 వేల కోట్ల పైగా పందేలు
- అంబరాన్నంటిన సంక్రాంతి సంబురం
- కత్తులు దూసిన కోళ్లు
- చేతులు మారిన వందల కోట్లు..
- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో భోగి నాడే 175 కోట్ల రూపాయల పందేలు
- ఈసారి పందాల్లో మార్చిన ట్రెండ్
- పందెంలో గెలిచిన డబ్బులతో పాటు బైక్‌లు, కార్ కూడా గిఫ్ట్‌గా ఇస్తున్నారు



**ఏలూరు/రాజమండ్రి**

కోడిపందేలు, గుండాటలు, పేకాటల్లో ఎన్ని కోట్లు చేతులు మారతాయో లెక్కగట్టి చెప్పేందుకు ప్రత్యేకంగా మనుషులేం ఉండరు. కాకపోతే.. ఒక్కో బరిలో తీస్తున్న నోట్ల కట్టలు, పెడుతున్న పందేలను చూస్తే.. ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో అంచనా వేయొచ్చు. ఈ రెండ్రోజుల్లోనే.. అంటే భోగి, సంక్రాంతికి కలిపి కనీసం వెయ్యి కోట్ల రూపాయల దాకా చేతులు మారి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కోడిపందేలు భోగి, సంక్రాంతి, కనుమల్లోనే కాదు.. పండక్కి వారం ముందే మొదలవుతాయి. పండగ తరువాత కూడా నడుస్తుంటాయి. ఈ లెక్కన పోయిన ఏడాది ఏకంగా 3వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఈసారి సంక్రాంతి సీజన్‌లో 3వేల కోట్లు దాటుతుందని అంచనా..ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో భోగి నాడే 175 కోట్ల రూపాయల పందేలు జరిగినట్టు చెబుతున్నారు. ఇక మొత్తం గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, రాయలసీమ - మిగతా3లో



## దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణం

- వాయుసేన అమ్ములపొదిలోకి మూడు యుద్ధ నౌకలు..
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ
- నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది
- రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి ప్రారంభించాం
- ఇవన్నీ భారత్ లో తయారైనవే
- వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది



## కాంగ్రెస్ కొత్త కార్యాలయం ప్రారంభం

- ఈ కొత్త భవనానికి ఇందిరాగాంధీ భవన్ అనే పేరు
- అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా కొత్త కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ
- భవనం నిర్మాణం పూర్తి కావడానికి 15 ఏళ్లు పట్టడం విశేషం.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ



- ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్..
- కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్
- కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైంది
- కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదు

# ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్



- పనులు త్వరగా జరిగేలా చేస్తారు
- వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు.
- విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది
- భావి సమస్యలను పరిష్కరిస్తుంది
- ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది

**విజయవాడ**

విజన్ ఉన్నవారికి దూరదృష్టి ఎక్కువ. భావితరాల గురించి ఆలోచన చేస్తారు. సమస్యలకు పరిష్కారం కనుగొంటారు. పనులు త్వరగా జరిగేలా చేస్తారు. వ్యయ ప్రయాసలు లేకుండా చూస్తారు. ఉపాధి కల్పనపై దృష్టి పెడతారు. విజన్ ఉంటే.. ఎంత కష్టమైన పని అయినా సులభం అవుతుంది. భావి సమస్యలను పరిష్కరిస్తుంది. ఆటంకాలను తొలగిస్తుంది. అవసరాలను తీరుస్తుంది. వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తుంది. రాజకీయాల్లో మంచి విజన్ ఉన్న నేతగా ఏపీ సీఎం - మిగతా3లో

# త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణం



- 15 రోజుల్లోగా నామినేటెడ్ పోస్టులు భర్తీ
- కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం
- కష్టపడిన వారికి గుర్తింపు
- క్లస్టర్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అందరిలో మూమెంట్ రావాలి
- పార్టీకోసం కొంత సమయం కేటాయించాలి
- నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావు
- క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి

**తిరుపతి/నారావారిపల్లె**

త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేస్తాం, ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తాం, పార్టీకోసం అధిక సమయం కేటాయిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారి పల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం అని అన్నారు. క్లస్టర్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అందరిలో మూమెంట్ రావాలి. పార్టీకోసం కొంత సమయం కేటాయించాలి. నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి. నాయకుల పనితీరుపై వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ - మిగతా3లో



## లండన్ పర్యటనకు మాజీ సీఎం జగన్

**కుమార్తె పట్టా ప్రదానోత్సవానికి హాజరుకానున్న జగన్**

**అమరావతి**

వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి లండన్ పర్యటనకు వెళ్లారు. తన రెండో కుమార్తె వర్షారెడ్డి పట్టా ప్రదానోత్సవానికి వైయస్.జగన్ దంపతులు హాజరుకాను న్నారు. వైయస్ జగన్ రెండో కుమార్తె వర్షారెడ్డి ప్రపంచప్రఖ్యాత కింగ్స్ కాలేజీ లండన్‌లో ఎంఎస్, ఫైనాన్స్ కోర్సును పూర్తిచేసి, చక్కటి ప్రతిభతో డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఈనెల 16న కింగ్స్‌కాలేజ్, లండన్‌లో ప్రదానోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో వైయస్.జగన్ దంపతులు పాల్గొనున్నారు. ఈ నెలాఖరున వైయస్ జగన్ లండన్ నుంచి తిరిగి ప్రయాణం అవుతారనీ వైఎస్సార్సీపీ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణం

**ముంబై :** భారత వాయుసేన అమ్ములపొదిలోకి మరో మూడు యుద్ధనౌకలు వచ్చి చేరాయి. అధునాతన ఐఎన్ఎస్ సూరత్ ఐఎన్ఎస్ నీలగిరి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ యుద్ధనౌకలను ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అనంతరం మూడు నౌకలను జాతికి అంకితం చేశారు. ఇలా ఒకేసారి మూడు యుద్ధ నౌకలను ప్రారంభించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. వీటి రాకతో నేవీ బలం పెరుగనుంది. ఈ యుద్ధ నౌకలు భారత సైన్యానికి మరింత శక్తినిస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణరంగంలో మేకిన్ ఇండియా ఆవిష్కృతమవుతోందన్నారు. ప్రపంచంలో బలమైనశక్తిగా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు. దేశీయ విధానంలో యుద్ధనౌకల తయారీ గర్వకారణమన్నారు.

**యుద్ధనౌకల విశేషాలు..**

ఐఎన్ఎస్ సూరత్.. ఇది పీ15%బీ% గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేసిన నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత అధునాతన డిస్ట్రాయర్ వార్‌షిప్‌లలో ఒకటి. దీనిని 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇందులో అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్ ప్యాకేజీలు, అధునాతన నెట్‌వర్క్-సెంట్రిక్ సామర్థ్యాలు ఉన్నాయి. ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్ట్ మొదటి నౌక. దీనిని శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో ఇండియన్ నేవీకి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించింది. సముద్రంలో ఎక్కువసేపు ఉండటం దీని సామర్థ్యం. అలాగే ఇందులో అధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇది తరువాతి తరం స్వదేశీ యుద్ధనౌకలను సూచిస్తుంది.



ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 స్కార్పెన్ ప్రాజెక్టులో భాగంగా రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. జలాంతర్గామి నిర్మాణంలో ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ భాగస్వామ్యమైంది. సముద్ర భద్రతలో ఈ యుద్ధనౌక కీలకం కానున్నది.

# అమృత స్నానం.. పోటెత్తిన భక్తజనం

**లక్నో :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో ప్రపంచంలోనే అతిపెద్ద అధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా సోమవారం ఉదయం పుష్య పూర్ణిమ స్నానంతో మొదలైంది. పన్నెండేళ్లకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా 45 రోజులు పాటు కొనసాగనుంది. తొలిరోజు సాయంత్రం 6గంటల వరకు 1.65కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. అయితే, కుంభమేళాలో రెండోరోజు అమృత స్నానం కోసం భక్తులు పోటెత్తారు. కుంభమేళాలో మొదటి అమృత స్నానం మకర సంక్రాంతి శుభసందర్భంగా జరగనుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో తెల్లవారు జామునుంచే గంగా, యమున, అంతర్వాహినిగా భావించే సరస్వతి నదుల త్రివేణి సంగమంలో సనాతన ధర్మంలోని 13 అఖాడాలకు చెందిన సాధువులు, రుషులు ఇవాళ పవిత్ర స్నానం ఆచరిస్తున్నారు. సనాతన ధర్మంలోని 13 అఖాడాల క్రమాన్ని మహా కుంభమేళా పరిపాలన విభాగం ఖరారు చేసింది. ప్రతి అఖాడాకు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు సమయాన్ని షెడ్యూల్ చేశారు. శ్రీ పంచాయతీ అఖరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఖారా తొలుత అమృత స్నానం చేశారు. రెండు అఖరాలు ఉదయం 5.15 గంటలకు శిబిరం నుంచి బయలుదేరి 6.15గంటలకు ఘాట్ వద్దకు చేరుకున్నారు. 40 నిమిషాల పాటు వీరు పవిత్ర స్నానాలు చేశారు. అనంతరం 6.55 గంటలకు ఘాట్ నుంచి బయలుదేరి వెళ్లిపోయారు. ఆ తరువాత శ్రీ తపోనిధి పంచాయతీ, శ్రీ నిరంజని అఖారా మరియు శ్రీ పంచాయతీ అఖారా ఆనంద్ ఉదయం 7.05 గంటలకు ఘాట్ వద్దకు చేరుకున్నారు. రెండు అఖారాలకు చెందిన నాగ సాధువులు 40 నిమిషాల పాటు పవిత్ర సంగమంలో అమృత స్నానం చేశారు. ఇలా.. వారికి కేటాయించిన సమయం ప్రకారం అఖారాలు ఘాట్ వద్దకు చేరుకొని పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ ట్విటర్ ఖాతాలో మహాకుంభ మేళాలో మంగళవారం తెల్లవారు జామున తీసిన కొన్ని ఫొటోలను షేర్ చేశారు. ఇది మన సనాతన సంస్కృతి మరియు విశ్వాసానికి సజీవ రూపం అని రాశారు. మకర సంక్రాంతి సందర్భంగా మహాకుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద మొదటి అమృత స్నానం ఆచరించి పుణ్యం పొందిన భక్తులందరికీ అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ కొత్త కార్యాలయం ప్రారంభం

**న్యూఢిల్లీ :** గత 47 ఏళ్లుగా దేశ రాజధాని ఢిల్లీలోని 24 అక్బర్ రోడ్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం చరిత్ర నేటితో ముగిసింది. కాంగ్రెస్ పార్టీ తన కొత్త జాతీయ కార్యాలయాన్ని కోట్లా రోడ్ లోని 9-ఏ ప్లాట్ వద్ద నిర్మించిన ఇందిరాగాంధీ భవన్ లో ప్రారంభించింది. ఈ కొత్త కార్యాలయం ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి సుమారు 400 మంది హాజరయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సంలో జాతీయ జెండా ఆవిష్కరించి, వందీ మాతరం గీతాన్ని ఆలపించారు.

కొత్త కార్యాలయం ప్రత్యేకతలు

ఈ కొత్త భవనానికి ఇందిరాగాంధీ భవన్ అనే పేరు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఇందిరాగాంధీ స్థానం ఎంతో విశిష్టమైందని నాయకులు గుర్తుచేసుకున్నారు. 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ పరిపాలనా, వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మితమైంది.

అంతస్తుల కేటాయింపు

ఐదో అంతస్తులో మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ప్రత్యేక కార్యాలయాలు.

నాలుగో అంతస్తు: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శుల కోసం.

మూడో అంతస్తు: రాష్ట్ర ఇంచార్జుల కోసం.

రెండో అంతస్తు: ఏఐసీసీ కార్యదర్శులకు కేటాయించారు.

పైగా కొత్త కార్యాలయంలో మీడియా ప్రతినిధులకు గ్రౌండ్ ఫ్లోర్ వరకే అనుమతి ఉంది. బిజేపీ ప్రధాన కార్యాలయంలో కూడా ఇలాంటి విధానమే ఉండడం గమనార్హం.

కొత్త కార్యాలయం నిర్మాణం వెనుక కారణాలు

2005-2006లో, సుప్రీంకోర్టు ఒక కీలక ఆదేశం జారీ చేసింది. రాజకీయ పార్టీలు తమ కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లో కలిగి ఉండకూడదని నిర్దేశించింది. ఆ తరువాత, కాంగ్రెస్ పార్టీ 2009లో కొత్త కార్యాలయం నిర్మాణం చేయాలని భావించింది. అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా కొత్త కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరిగింది. అయితే భవనం నిర్మాణం పూర్తి కావడానికి 15 ఏళ్లు పట్టడం విశేషం. కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ రాజధాని ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లో నిర్మితమైంది. ఇది భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయానికి కేవలం కొద్ది దూరంలోనే ఉంది.



**కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల చరిత్ర**

24 అక్బర్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ పాత కార్యాలయం 1978 నుంచి జనవరి 15, 2025 వరకు వరకు కొనసాగింది. 1977లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత, అప్పటి రాజ్యసభ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక), తన అధికారిక నివాసాన్ని కాంగ్రెస్ పార్టీకి తాత్కాలిక కార్యాలయంగా అందించారు. ఈ కార్యాలయంలో ఉన్నప్పుడే.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విజయాలు అందాయి. కానీ గత 10 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసింది..

విజయాలు: 1980, 1984, 1991, 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది.

పరాజయాలు: 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుస పరాజయాలు.

**ఇందిరాగాంధీ భవన్: కొత్త అధ్యాయం**

ఈ కొత్త కార్యాలయం కాంగ్రెస్ పార్టీకి ప్రేరణగా నిలుస్తుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నూతన కార్యాలయం ప్రారంభంతో, పార్టీ కార్యకలాపాలను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరా భవన్ ప్రారంభంతో, కాంగ్రెస్ పార్టీ తన చరిత్రలో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. 24 అక్బర్ రోడ్ లోని విజయాల గౌరవాన్ని గుర్తుంచుకుంటూనే, ఈ కొత్త భవనం కొత్త విజయాలకు వేదిక కావాలని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన మెటా సంస్థ




**న్యూఢిల్లీ:** భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు. మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబే తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

## ఈడీ విచారణకు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాపై ఈడీ విచారణకు హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. మార్చిలో అరెస్ట్ అయిన 56 ఏళ్ల రాజకీయ నాయకుడిపై ప్రత్యేక మనీ లాండరింగ్ ప్రివెన్షన్ యాక్ట్ (ఖఓఒం) కోర్టు ముందు ఫెడరల్ ఏజెన్సీ గత సంవత్సరం ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌పై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ జరపడానికి అవసరమైన అనుమతిని హోంమంత్రిత్వ శాఖ ఇటీవల మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. కేజ్రీవాల్‌ను వ్యక్తిగతంగానే కాకుండా ఆయన రాజకీయ పార్టీ ఆప్ జాతీయ కన్వీనర్‌గా కూడా నిందితుడిగా చేర్చారు. ఢిల్లీ ఎక్సైజ్ "స్కామ్"కి "ప్రధాన సూత్రధారి, కీలక కుట్రదారు" అని మాజీ ముఖ్యమంత్రిని ఈడీ అభివర్ణించింది. రాష్ట్ర మంత్రి, ఆప్ నాయకులు, ఇతరులతో కలిసి ఆయన పనిచేశారని ఆరోపించింది. ఆప్ ఒక రాజకీయ పార్టీ కాబట్టి, భారతదేశ పౌరుల సంఘం లేదా సంస్థగా నిర్వచించవచ్చని, అందువల్ల దీనిని ఖఓఒం సెక్షన్ 70లో పేర్కొన్నట్టుగా "కంపెనీ"గా వర్గీకరించవచ్చని ఈడీ గతంలో పేర్కొంది. 'నేరం జరిగిన సమయంలో కేజ్రీవాల్ ఆప్‌కి బాధ్యత వహిస్తున్నందున, ఆయన, అలాగే ఆయన పార్టీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద పేర్కొన్న నేరాలకు దోషులుగా పరిగణనలోకి వస్తారు. విచారణ, శిక్షకు గురవుతారు' అని ఈడీ పేర్కొంది. 2021-22 సంవత్సరానికి ఢిల్లీ ప్రభుత్వ లిక్కర్ పాలసీని రూపొందించడంలో, అమలు చేయడంలో అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించినది ఈ ఎక్సైజ్ కేసు. తరువాత ఈ పాలసీని రద్దు చేశారు. ఆరోపణలపై అఃఎ విచారణకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎ ఐ సక్సేనా సిఫారసు చేశారు. తదనంతరం, ఈడీ ఖఓఒం కింద కేసు నమోదు చేసింది. 2022 ఆగస్టు 17న నమోదు చేసిన సీబీఐ ఈఎఫ్ఐని పరిగణనలోకి తీసుకుని, ఈడీ 2022 ఆగస్టు 22న ఆరోపణలను పరిశోధించడానికి మనీలాండరింగ్ కేసును దాఖలు చేసింది.

## దాచనక్కర్లేదు.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో అసలు నిజం బయటపడింది..

**బీజేపీ చీఫ్ జేపీ నడ్డా ఫైర్**



కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆ పార్టీ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్‌ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు.. ఇటీవల మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీపై విమర్శలు గుప్పించారు.. రాజ్యాంగాన్ని కించపరిచేలా.. దేశ స్వాతంత్రపోరాటాన్ని అవమానపరిచేలా భగవత్ మాట్లాడారనీ మండిపడ్డారు. రాజ్యాంగం పునాదుల మీద దేశప్రజలతో కాంగ్రెస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ఈ క్రమంలోనే.. ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు.. దేశంతోనూ పోరాడుతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో దుమారం రేపాయి.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. " మన భావజాలం ఆర్ఎస్ఎస్ భావజాలం వలె వేల సంవత్సరాల నాటిది.. అది వేల సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో పోరాడుతూనే ఉంది. మనం.. న్యాయమైన పోరాటం చేస్తున్నామని అనుకోవద్దు. ఇందులో ఎలాంటి న్యాయమూ లేదు. బిజెపి లేదా ఆర్ఎస్ఎస్ అనే రాజకీయ సంస్థతో పోరాడుతున్నామని మీరు విశ్వసిస్తే, ఏమి జరుగుతుందో మీకు అర్థం కాదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మన దేశంలోని ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. ఇప్పుడు మనం బీజేపీ, ఆర్ఎస్ఎస్ తోపాటు.. భారత రాష్ట్రంతో పోరాడుతున్నాం." అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీపైనే కాకుండా భారత రాష్ట్రంపై కూడా పోరాడుతోందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది..ఆ పార్టీ నేత అమిత్ మాల్వియా రాహుల్ వీడియోని %శ%లో షేర్ చేశారు. రాహుల్ ఇప్పుడు భారత రాజ్యానికి వ్యతిరేకంగా బహిరంగంగా యుద్ధం ప్రకటిస్తున్నారని ఆయన రాశారు. అదే సమయంలో, కాంగ్రెస్ అసలు నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశారని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.

**జేపీ నడ్డా ఫైర్..**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'ఇకపై దాచాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్‌లోని అసహ్యకరమైన నిజాన్ని ఇప్పుడు సొంత నాయకుడే బట్టబయలు చేశాడు. తాను భారత రాష్ట్రంపై పోరాడుతున్నానని.. దేశానికి తెలిసిన విషయాన్ని స్పష్టంగా చెప్పినందుకు రాహుల్ గాంధీని నేను అభినందిస్తున్నాను.. రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండి పడ్డారు.

# చివరికి కోడే గెలిచింది

-మొదటిపేజీ తరువాయి

జిల్లాల్లో జరిగే కోడిపందేలను కూడా లెక్కేస్తే.. ముక్కున వేలేసుకోవాల్సిందే. కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరిగా ఉన్న అంపాపురంలో ఏకంగా 10 కోట్లకు పైన పందేలు జరిగినట్టు చెబుతున్నారు. పైగా ఈసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ నాయకుల చేతుల మీదుగా కోడిపందేలు ప్రారంభమయ్యాయి. దీంతో.. చాలాచోట్ల పోలీసులు చూసీచూడనట్టుగా వ్యవహరించారు. ఈసారి ఏపీ సరిహద్దున ఉన్న తెలంగాణ జిల్లాల్లోనూ జోరుగా కోడిపందేలు జరిగాయి. భోగికి ముందే తెలంగాణలోని ఆంధ్రా సరిహద్దుల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి.ఈసారి పందాల్లో ట్రెండ్ మార్చారు.. లక్షల విలువైన బహుమతులను సైతం ప్రకటించారు. కోడిపందేల్లో గెలిచిన వారికి మహీంద్రా థార్ కారు, బుల్లెట్ బండ్లు, యూనికార్న్ బైక్‌లను గిఫ్టులుగా ఇస్తున్నారు. పందేలు ఆడ్డానికి కోళ్లతో వచ్చిన కొందరు బైక్‌లు గెలిచి రయ్‌మంటూ ఇళ్లకెళ్లారు. అలాగని డబ్బులు ఇవ్వరని కాదు. పందెంలో గెలిచిన డబ్బులతో పాటు బైక్‌లు, కార్ కూడా గిఫ్ట్‌గా ఇస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ పందేలు జరిపిస్తే.. నిర్వాహకులకు కూడా ఎక్కువ కమిషన్ వస్తుంది. అందుకే, ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది.

బరుల వద్ద బరితెగింపు

రాష్ట్రంలో సంక్రాంతి పండగ చాలా స్పెషల్. విదేశాలు, ఇతర రాష్ట్రాలు, నగరాలు, పట్టణాల్లో ఉన్నవారు అందరూ పండగకు సొంతూళ్లకు వస్తారు. ఘనంగా సంబరాలు చేసుకుంటారు. సంక్రాంతి సందర్భంగా కొన్ని జిల్లాల్లో కోడి పందేలు నిర్వహిస్తే.. మరికొన్ని జిల్లాల్లో ఎడ్ల పందాలు, గుండాటలు, జాతరలు నిర్వహిస్తారు. ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. అసలు సమస్య ఇక్కడే వచ్చిందిపండగకు సొంతూళ్లకు వచ్చేవారిని దోచుకునేందుకు కొందరు ప్లాన్ చేశారు. ముఖ్యంగా కోడి పందాలు చూడటానికి, పందెం కాయడానికి చాలామంది ఆసక్తి చూపించారు. అలా వచ్చిన వారు అక్కడి పరిస్థితులు చూసి ఆశ్చర్యపోయారు. పందెం బరుల దగ్గర నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. అదే స్థాయిలో డబ్బులు దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో కోడి పందాలు నిర్వహించే ఓ చోట.. కారు పార్కింగ్ పేరిట భారీగా డబ్బులు వసూలు చేశారు.



ఒక్క కారుకు రూ.200 పార్కింగ్ ఫీజు వసూలు చేశారు. అంతేనా కోడి పందాలు నిర్వహించే బరుల దగ్గర మద్యం మొదలు.. అన్నీ లభించాయి. కానీ సాధారణ రేట్ల కంటే.. దాదాపు 10 రెట్లు ఎక్కువ వసూలు చేశారు. గ్రామాలకు దూరంగా బరులు ఉండటంతో.. వచ్చినవారు కూడా ఏమీ చేయలేక డబ్బులు సమర్పించుకున్నారు.అయితే.. ఈ వ్యవహారాన్ని వైసీపీ క్యాష్ చేసుకుంది. 'ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్లు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. కానీ.. కూటమి నాయకుల ఆదాయం వందల రెట్లు పెరిగింది. ఇలాంటి దోపిడీల వల్ల' అని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. రూ.200 పార్కింగ్ ఫీజు వసూలు చేసిన టికెట్లను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇది కాస్త వైరల్ అయ్యింది. చాలాచోట్ల కూటమి నేతలో దగ్గరుండి పందాలు నిర్వహించారని వైసీపీ ఆరోపిస్తోంది.ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జోరుగా కోడి పందాలు నిర్వహించారు. ఈ జిల్లాల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయనే ప్రచారం జరుగుతోంది. పందాలు కాసేవారే కాకుండా.. నిర్వాహకులు భారీగా డబ్బులు సంపాదించారనే టాక్ నడుస్తోంది. పందెం గెలిచిన వారి నుంచి పర్సంటేజీలు, ఇతర దుకాణాలు నిర్వహించినందుకు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసి బాగా కూడబెట్టుకున్నారనే ప్రచారం జరుగుతోంది.

# త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

తీసుకుంటాం. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలి. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉంది. టర్మ్ లిమిట్స్ ఉండాలి, జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను 3వసారి కొనసాగుతున్నాను. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలి. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలి. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుంది. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చాం. ఫీల్డ్ లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుంటాం.

### ప్రజల్లో మమేకమై సేవలందించండి

1994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి. ఈసారి భారీ మెజారిటీతో గెలిచాం. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేనివిధంగా 164 సీట్లు ఇచ్చారు, మనం ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనం సేవలందించాలి. అహంకారంగా మాట్లాడకూడదు, రెడ్ బుక్ ను నేను మర్చిపోలేదు. తనపని తాను చేసుకుపోతుంది. యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పుచేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది త్వరలో జైలుకు వెళ్తారు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపడొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. చంద్రగిరి నియోజకవర్గంలో సభ్యత్వం మంచిగా చేశారు, కష్టపడ్డారు. దేశచరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ చేయనివిధంగా కోటి సభ్యత్వం చేశాం. జనవరి 1నుంచే కోటిమందికి ఇన్సూరెన్స్ అమలవుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. 5లక్షల బీమా ఇప్పించే బాధ్యత నాది. కార్యకర్తల పిల్లల భవిష్యత్తు గురించి అడుగుతున్నారు, ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందిస్తున్నాం. స్వయం ఉపాధిపై దృష్టిసారిస్తున్నాం.

### మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

మనం చేసింది చెప్పుకోవాల్సిన అవసరం ఉంది..అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ను మనం ఒకేసారి వెయ్యి పెంచి 4వేలు చేశాం. గత ప్రభుత్వం వెయ్యి పెన్షన్ పెంచడానికి అయిదేళ్లు పట్టింది. వికలాంగులకు 3వేల నుంచి 6వేలు చేశాం. భారతదేశంలో ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు. అన్నక్యాంటీన్లు పెట్టాం, గ్యాస్ ఉచితంగా ఇస్తున్నాం. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రాధాన్యత క్రమంలో బాబు సూపర్ 6 హామీలు నెరవేర్చితీరుతాం. నిరుద్యోగ యువత కోసం మెగా డిఎస్సీ ప్రకటించాం, త్వరలో నోటిఫికేషన్ ఇస్తాం. జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం. గత ప్రభుత్వంలో ఏర్పడిన గుంతలు పూడ్చడానికి 2వేల కోట్లు ఖర్చయింది. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళుతున్నాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం మద్దతు నిస్తోంది. ఇంకా సిబ్బంది బకాయిలు 7వేల కోట్లు క్లియర్ చేయాల్సి ఉంది. వారిలా మనం పరదాలు కట్టుకుని తిరగడం లేదు, అడిగినవారికి సమాధానం చెబుతున్నాం.

### కూటమిలో మనది పెద్దన్నపాత్ర

కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్ట్రాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. కొన్నిసార్లు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటాయి. కలసికట్టుగా ముందుకెళితేనే సత్ఫలితాలు వస్తాయి. ప్రజాసమస్యల పరిష్కారానికి నేను ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నాను. 1985తర్వాత గెలవని మంగళగిరిలో 2019లో పోటీచేసి నేను ఓడిపోయాను, ఆ తర్వాత గ్రామ, మండలస్థాయిలో పార్టీని ప్రక్షాళన చేశాం. ప్రజల్లో మమేకమై పనిచేసి, వారి మనసు గెలిచాం, సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం, కార్యకర్తలకు కష్టమొచ్చినపుడు నిలబడ్డా, వారు నా వెనుక నిలబడ్డారు. ఇటీవల ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ భారీ మెజారిటీతో గెలిచా. నన్ను, చంద్రబాబును ఓడించడానికి కుప్పం, మంగళగిరిలో ఓటుకు 4వేల చొప్పున 150కోట్లు ఖర్చుపెట్టారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తుంటారు. నేను భారీ మెజారిటీతో గెలిచినా 20బూత్ లలో మైనస్ వచ్చింది, ఆ బూత్ లపై ఇప్పుడు దృష్టి పెట్టాం. ఎన్నికల్లో గెలిచాక అనునిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్నా. ప్రజాదర్బార్ నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాను.

ఈ నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీచేస్తాం, ఎఎంసిలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం, పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ %-% భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్ కు గుర్తింపునిస్తాం. పనితీరు ఆధారంగా పదవులు ఇస్తాం. అనేక మోడళ్లు తీసుకుని కార్యకర్తల బలోపేతానికి కృషిచేస్తాం. ప్రజలు, వెంకటేశ్వరుని ఆశీస్సులతో ముందుకెళదాం. పంచాయితీ ఎన్నికలు రాబోతున్నాయి, అప్రమత్తంగా పనిచేయండి.పెన్షన్, గ్యాస్ వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లండి. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. కార్పొరేషన్ లో విలీనం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని కొందరు చెబుతున్నారు, పాత పంచాయితీలను కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం. రాజకీయాల్లో అతిగా మాట్లాడిన వారిని ప్రజలు క్షమించరు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. గతంలో టివి ఆన్ చేస్తే బూతులు, దాడుల వార్తలు ఉండేవి. ప్రత్యర్థులపై కక్షసాధింపు మన విధానం కాదు, వారిని రాజకీయంగానే ఎదుర్కొందాం. సమస్య తలెత్తినపుడు అలిగి ఇంట్లో కూర్చుంటే పార్టీకి ద్రోహం చేసిన వారవుతారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకొని ముందుకు సాగాలని మంత్రి లోకేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# మూడు ఇండస్ట్రియల్ సిటీలు

**తిరుపతి :** కేంద్రంలోనూ ఎన్డీఏ సర్కారు ఉండటంతో.. కీలక ప్రాజెక్టులు దక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఇండస్ట్రియల్ సిటీలు ఏర్పాటు కానున్నాయి. దేశవ్యాప్తంగా 20 ఇండస్ట్రియల్ సిటీలను కేంద్రం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మూడు ఏపీలోనే ఏర్పాటు కానుండటం విశేషం. తిరుపతి జిల్లాలో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ ( క్రిస్ సిటీ) ఏర్పాటుకానుంది. చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో క్రిస్ సిటీ ఏర్పాటు కానుంది. అలాగే కర్నూలు జిల్లాలో ఓర్వకల్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటవుతోంది. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. మరొకటి కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు కానుంది. విశాఖపట్నం - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం జరగనుంది.వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే రూ.2,786 కోట్ల వ్యయంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ, రూ.2,137 కోట్లతో కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు విమానాశ్రయానికి 12 కిలోమీటర్ల దూరంలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫార్మాస్యూటికల్స్ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అలాగే కడప జిల్లా కొప్పర్తి



ఇండస్ట్రియల్ సిటీ 2596 ఎకరాలలో అభివృద్ధి చేయనున్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ద్వారా 54,500 మందికి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ 45 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోవైపు తిరుపతి జిల్లా క్రిస్ సిటీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే శంకుస్థాపన చేశారు. కృష్ణపట్నం పోర్టు, చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ల ఆధారంగా క్రిస్ సిటీ ఏర్పాటవుతోంది. 10 వేల ఎకరాల్లో మూడు దశల్లో క్రిస్ సిటీ నిర్మాణం జరగనుంది. క్రిస్ సిటీ ద్వారా రూ.37,500 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 4.67 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి దశ పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. తొలిదశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2139.43 కోట్లు. క్రిస్ సిటీ ప్రాజెక్టును 2027 ఫిబ్రవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

**ఢిల్లీ :** సుప్రీంకోర్టులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. ఛార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం పేర్కొంది. గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు సూచించింది. 2023 నవంబరులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక విలేకరి బాల గంగాధర్ తిలక్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరెవరు..? మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏంటి..? అని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి (థర్డ్ పార్టీ) ఎందుకు ఉంటారని ధర్మాసనం నిలదీసింది. సంబంధం లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇంకోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని విలేకరిని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌ను డిస్మిస్ చేసింది.

## ఏపీలో వాట్సప్ గవర్నెన్స్

-మొదటిపేజీ తరువాయి

నారా చంద్రబాబు నాయుడుకు గుర్తింపు ఉంది. టెక్నాలజీని విరివిగా వినియోగించడంలో ఆయన దిట్ట. తెలంగాణ రాజధాని అభివృద్ధికి ఆయన విజనేకారణం. ఇప్పుడు ఏపీ సీఎంగా మరో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకురాబోతున్నారు.ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్న వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం ఉండదు. ఇంట్లో నుంచే సేవలను పొందవచ్చు. డేట్ ఆఫ్ బర్త్, కులం, నివాసం, ఆదాయం వంటి 150 సర్వీస్‌లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తొలగించేందుకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు. సమయం వృథా కాకుండా ఉండడమే కాకుండా డబ్బులు ఆదా అవుతాయని అధికారులు పేర్కొంటున్నారుదేశంలో 64 లక్షల పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ప్రజలకు ఇస్తుంది. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ అనే లక్ష్యాలతో ప్రభుత్వం నూతన సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టబోతోంది. పేదరికం, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెన్షన్లు రెట్టింపు చేశారు. దీంతో పేదల ఆదాయం పెరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 199 అన్న క్యాంటీన్లద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇక పైపులైన్ ద్వారా వంటగాయస్ సరఫరాకు చర్యలు చేపడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న రూ,6,700 కోట్లు విడుదల చేశారు. ఈ ఏడాది పల్లెలకు పండుగ కళ వచ్చిందని సీఎం తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు పండుగలు కూడా ప్రశాంతంగా జరుపుకోలేకపోయారని తెలిపారు. ప్రతీపల్లె, ప్రతీ ఇల్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకే స్వర్ణాంధ్ర విజన్ ?2047 కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ప్రజల తలసరి ఆదాయం, ఆరోగ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఇక సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## కోడి మాంసానికి భలే..భలే

**ఏలూరు :** కోళ్లు కత్తులు దూస్తున్నాయి. కోట్లు చేతులు మారుతున్నాయి. సంక్రాంతి పండుగ వేళ పందెం కోడి.. తొడకొట్టి బరిలోకి దిగింది. ప్రత్యర్థితో హోరా హోరీగా పోరాడింది. మినీ స్టేడియాల రీతిలో ఏర్పాట్లు.. వేల మంది వీక్షకులు.. అరుపులు, కేకలు, పందెం రాయుళ్ల జోరు.. వ్యాఖ్యాతల హోరు.. గోదారి జిల్లాలలో సందడి ఇది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పగలూ, రేయి అనే తేడా లేకుండా కోడిపందేలు భారీగా జరుగుతున్నాయి. వేల నుంచి లక్షల వరకూ కోడి పందేలు నిర్వహిస్తున్నారు. ఇక పందేల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. డబ్బులు చేతిలోనే ఉండాల్సిన పనిలేదు. ఇక్కడ కూడా డిజిటల్ ఇండియా వచ్చేసింది. యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తే వెంటనే నగదు ఇచ్చేలా ప్రైవేట్ బ్యాంకులు స్టాళ్లు కూడా ఏర్పాటు చేశాయంటే మీరు అర్థం చేసుకోవచ్చు.కోడి పందేలలో గెలిచి డబ్బులు గెలుచుకోవటం ఒకటైతే.. పందెం గెలిచిన కోడి యజమానికి ఇస్తున్న బహుమతులు మరొకటి. ఇలా పందెం గెలిచిన కోడి యజమానులకు ప్రత్యేక బహుమతులు అందిస్తున్నారు. కరపలో ఏకంగా మహీంద్రా థార్ కారు బహుమతిగా ప్రకటించారు. 60 కోడి పందేలలో ఎవరెక్కువ గెలిస్తే వారికి థార్ కారు బహుమతిగా ఇవ్వనున్నారు. హోండా యాక్టివాలు, రాయల్ ఎన్ ఫీల్డ్ బైకులు ఇలా అబ్బో లిస్టు పెద్దగానే ఉంది లెండి. అయితే కోడి పందేలు గెలిచినవారు, పందెం కోళ్ల యజమానుల సంగతి పక్కనబెడితే.. పందెంలో ఓడిపోయిన కోళ్లకు కూడా భారీగా డిమాండ్ ఉంది.కోడిపందేల్లో చనిపోయిన కోడిపుంజు మాంసాన్ని కోస మాంసం అని పిలుస్తుంటారు. కృష్ణా, గోదావరి జిల్లాలలో ఈ కోస మాంసానికి ఇప్పుడు భారీగా డిమాండ్ ఉంది సంక్రాంతి పండుగ మూడురోజులలో ఒక్కసారైనా ఈ కోస మాంసం రుచి చూడాలనేది ఇక్కడి ప్రజల నమ్మకం. అందుకే కోస మాంసం కోసం భారీ డిమాండ్ ఉంది. కొంతమంది దూరంగా ఉన్న తమ బంధుమిత్రులకు, రాజకీయ నేతలకు కూడా ఈ కోస మాంసం పంపిస్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందనేదీ అర్థం చేసుకోవచ్చు. ఈ కోస మాంసాన్ని రూ.2000 నుంచి రూ.3000 పెట్టి మరీ కొంటున్నారు. కనుమ పండుగ రావటంతో ఈ రేటు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో కొంతమంది ఇంట్లో పెంచిన కోడిపుంజులకు గాట్లు పెట్టి అమ్ముతున్నట్లు తెలిసింది. పెరటి కోడిపుంజులను తక్కువ రేటుకు కొనుగోలు చేసి.. బ్లేడ్లతో గాట్లు పెట్టి కాల్చి.. కోస మాంసంగా అమ్ముతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి

## వైసీపీ టార్గెట్ పవన్

విజయవాడ : తిరుపతిలో వైకుంఠ దర్శనం టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతోంది. అయితే ఘటన జరిగిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్ తో పాటు పలువురు రాజకీయ నేతలు, మంత్రులు ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు ఆస్పత్రులకు వెళ్లి బాధితుల్ని పరామర్శించారు. మిగతా వారి సంగతి ఎలా ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేర్వేరుగా తిరుపతిలో పర్యటించడం చర్చనీయాంశమైంది. ఇక వైసీపీ నేతలు ఈ ఘటనకు సంబంధించి పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది.తిరుమల చరిత్రలోనే తీవ్ర విషాదం చోటు చేసుకుంది.. రద్దీ సమయాల్లో తొక్కిసలాటలు జరగడం సాధారణమే అయినప్పటికీ.. తొలిసారిగా, ఆ దశ దాటి భక్తుల మరణాలూ సంభవించాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్న నేపథ్యంలో.. తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్లే మృత్యు వేదికలయ్యాయి. సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు.. తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏకంగా 90 టోకెన్ జారీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఇలా గేట్లు తెరవగానే అలా భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో? పలుచోట్ల తొక్కిసలాట జరిగింది.. బైరాగిపట్టెడ కేంద్రం వద్ద పరిస్థితి మరింత విషమించింది. రద్దీలో ఇరుక్కుపోయిన భక్తులు ఊపిరాడక అల్లాడిపోయారు. మహిళలు మరింత విలవిలలాడారు. ఈ విషాదంలో ఆరుగురు మరణించగా.. వారిలో ఐదుగురు మహిళలే. తొక్కిసలాటలో పెద్దసంఖ్యలో భక్తులు గాయపడ్డారు. వారికి తిరుపతిలోని స్విమ్స్, రుయా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తొక్కిసలాటల్లో గాయపడటం వంటి ఘటనలు జరిగినప్పటికీ.. మరణాలు సంభవించడం ఇదే మొదటిసారి అంటున్నారుఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పని చేశారని .. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్ వో శ్రీధర్ ను తక్షణమే బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగేఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం.టీటీడీ ద్వారా మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.


## సంపాదకీయం

# వర్సిటీ కాషాయీకరణకు ఎత్తుగడ!

!నూతన సంవత్సరమైన 2025 విద్యా రంగంపైన మరో దాడితో ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ద్వారా కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది ('యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం ప్రమోషన్ ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు' పేరిట). దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది. యూజీసీ చెప్పే ప్రకారం దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 481 రాష్ట్రాల యూనివర్సిటీలు వున్నాయి. ఈ నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యూనివర్సిటీలకు కూడా నియామకాలు చేసేందుకు, వాటి నిర్వహణ ఎలా వుండాలో చెప్పేందుకు హక్కులను కబళించేస్తున్నది. రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన సమాఖ్య సూత్రంపై ఇది ప్రత్యక్షంగా దాడి చేయడమే. దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వి.సి ల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడం కోసం ఇవి ఉద్దేశించబడ్డాయి. ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు–యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్–సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు.కొత్త ముసాయిదా చెబుతున్న మార్పులు కేంద్ర ప్రభుత్వానికి మొగ్గు చూపేవిగానూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ హక్కును లాగేసుకుని ఛాన్సలర్‌కు అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధికి ఇస్తున్నాయి. ఇది నియామకాలను కేంద్రం చేతుల్లో పెట్టడమే గాక బీజేపీ, ఆరెస్సెస్, వీహెచ్‌పీలకు అనుకూలమైన వ్యక్తులను యూనివర్సిటీల వి.సిలుగా రుద్దేందుకు ఉద్దేశించాయి. కేరళలో గవర్నర్ పరిశీలన, ఎంపిక కమిటీ సిఫార్సులను తోసిరాజని ఆరెస్సెస్ అనుకూలమైన వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం ఇప్పటికే మనం చూశాం. బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) భారతీయ విద్యావ్యవస్థ కేంద్రీకృతం, వ్యాపారాత్మకం చేయడానికి బాట వేసింది. విద్యా వ్యవస్థలో ప్రాథమిక భాగస్వాములైన అధ్యాపకులు, విద్యార్థులు సరైన రీతిలోనే దాన్ని వ్యతిరేకించారు. ఎన్ఈపి విధాన నిర్దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ కొత్త నిబంధనల ముసాయిదా ముందుకొచ్చింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అది యూనివర్సిటీలు ఉన్నత విద్యా సంస్థలపై ఉమ్మడి ఎజెండా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రాల చేతుల్లోని ముఖ్యమైన స్థానాలన్నిటినీ వశపర్చుకోవడంలో భాగంగా సరైన అర్హతలు లేకున్నా హిందూత్వ భావజాలంగల వ్యక్తులను నియమించడం ప్రారంభించింది. తాను అధికారంలో లేని రాష్ట్రాలలో ఇందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నది. తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లతో పాటు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కూడా ఈ విధంగా గవర్నర్లు తమ పరిధిలోని యూనివర్సిటీల నిర్వహణలో నియంత్రణలో జోక్యంచేసుకోవడాన్ని ప్రతిఘటించింది. రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టగా ఈ ముసాయిదా నిబంధనలు రాష్ట్రాల హక్కులను కాలరాసేవిగా వున్నాయి. గవర్నర్లు సాగిస్తున్న ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు చట్టబద్ధ మైన విలువ కల్పించేందుకే ఈ ముసాయిదా నిబంధనలు వచ్చాయి.పాక్షిక ప్రయోజనాల సాధన కోసం గవర్నర్ల స్థానాన్ని పచ్చిగా ఉపయోగించుకోవడం జరుగుతు న్నది. ప్రతిపక్షాలు పాలన చేస్తున్న చోట్ల ఆ ప్రభుత్వాల పాలన సజావుగా సాగకుండా వీరు ప్రతిబంధకాలవుతున్నారు. ఎందుకంటే వారు చాలావరకూ కేంద్రంలోని పాలక పార్టీ ఏజెంట్లే. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నర్లకు యూనివర్సిటీ ఛాన్సలర్ల వంటి రాజ్యాంగ పదవులు అప్పగించినపుడు వారు ఆ పాలక పార్టీ ఎజెండాను అమలు చేయడానికే ఉపయోగిస్తారు. కేంద్ర,రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించబడిన రెండు కమిషన్లు ఛాన్సలర్లుగా గవర్నర్ల పాత్రపై వ్యాఖ్యానించడం గమనించదగింది. గవర్నర్ ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులతో సంప్రదింపులు జరపాలని చెప్పడం స్పష్టంగానే ప్రయోజనకరమని 1988లో నివేదిక సమర్పించిన సర్కారియా కమిషన్ పేర్కొంది. ప్రత్యేకించి ఛాన్సలర్లుగా వారి పాత్రను ప్రస్తావిస్తూ 'అలాంటి ముఖ్యమైన విషయాల్లో గవర్నర్ ఆ మంత్రిని సంప్రదించాలని సూచించడం మంచిదని' చెప్పింది. ఈ రెండు సిఫార్సులను కూడా అనుసరించింది లేదు. ఇలాంటిదే మరొకటైన పూంఛీ కమిషన్ సర్కారియా కమిషన్ నివేదిక తర్వాత ఇరవై ఏళ్లకు తన నివేదికనిచ్చింది. అది తన సిఫార్సు లలో సర్కారియా కన్నా మరో అడుగు ముందుకు వేసి ఇలా పేర్కొంది. "గవర్నర్లను యూనివర్సిటీ ఛాన్సలర్లగా చేసి తద్వారా వారికి అధికారాలు కట్టబెట్టడం గతంలో కొంత ప్రాధాన్యత కలిగివుండింది గానీ మారిన కాలమాన పరిస్థితులను బట్టి అవి ఇప్పుడు వర్తించేవిగా లేవు. యూనివర్సిటీ విద్య నియంత్రణపై మంత్రి వర్గానికి సహజంగానే ఆసక్తి వుంటుంది. కనుక విధులు అధికారాలలో ఘర్షణకు దారితీసే ఈ విధానాన్ని కొనసాగించవలసిన అవసరమేమీ లేదు. ఏ చట్టం కిందనైనా గవర్నర్‌కు యథాలాపంగా విధులు అప్పగించకూడదని కమిషన్ భావిస్తున్నది. తన పాత్ర రాజ్యాంగ నిబంధనలకే పరిమితం కావాలి" అని పేర్కొంది. సహజంగానే ఇలాంటి సిఫార్సులు బీజేపీ ప్రభుత్వానికి మింగుడుపడేవి కావు. బీజేపీ సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడం పట్ల ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యూజీసీ పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాని ఈ ముసాయిదా చెబుతున్నది. యూజీసీ చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యా సంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలను యూజీసీ నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది. ప్రధానంగా వివిధ యూనివర్సిటీలకు నిధులు పంపిణీ చేసేందుకు మాత్రమే యూజీసీ ఉద్దేశించింది తప్ప వాటిపై పెత్తనం చేసేందుకు కాదు. ఆ ముసాయిదాలో ఇంకా ముఖ్యమైన సిఫార్సులున్నాయి. అవి కూడా ఉన్నత విద్య ఆరోగ్యానికి హాని కలిగించేవే. ఈ నిబంధనల ద్వారా యూజీసీ నాన్ అకడమిక్ వ్యక్తులను కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించడాన్ని చట్టబద్ధం చేసుకోవాలను కుంటున్నది. గతంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వి.సి లుగా నియమితులైన సందర్భాలు మనకు తెలుసు. ఇప్పుడీ నిబంధనలు పరిశ్రమలకు సంబంధించిన వారిని కూడా వి.సి లుగా నియమించేందుకు అనుమతినిస్తున్నాయి. ఇది యూనివర్సిటీల అకడమిక్ స్వభావాన్ని దెబ్బతీసి వాటిని పరిశ్రమలకు, ప్రత్యేకించి ప్రయివేటు రంగానికి తోకలుగా మార్చేందుకు జరు పుతున్న దాడి ఇది. అంతేగాక దేశంలో స్థాపించబడిన ప్రయివేటు యూనివర్సిటీలకు అకడమిక్ వ్యక్తులనే వి.సి లుగా నియమించాలనే చింత లేకుండా స్వేచ్ఛ కల్పించే చర్య. ఇది ప్రయివేటు యూనివర్సిటీల విద్యా ప్రమాణాలను నాణ్యతపై మరింత రాజీకి దారితీస్తుంది. వివిధ యూనివర్సిటీలలో అధ్యాపక సిబ్బంది కూడా ఇప్పటికే ఈ నిబంధనలపై వ్యతిరేకత ప్రకటించారు. ఎందుకంటే వాటి వల్ల నియామకాల్లో నాణ్యత దెబ్బతినిపోతుంది. విద్యా సంబంధమైన ప్రమాణాలు సడలిపోవడం, యూనివర్సిటీల నాణ్యత దెబ్బ తినడమేగాక పని భారం పెంపు, తాత్కాలిక నియామకాల ప్రభావం పట్ల కూడా వారు విమర్శ చేశారు. ప్రజల సూచనల కోసం యూజీసీ విడుదల చేసిన ఈ నిబంధనల ముసాయిదా 30 రోజుల పాటు అందుబాటులో వుంటుంది. మన విద్యా వ్యవస్థ పట్ల, దేశ భవిష్యత్తు పట్ల ఆసక్తిగల వారందరూ ఈ నిబంధనలకు తమ వ్యతిరేకతను నమోదు చేయాలి. ఈ నిబంధనల ఉపసంహారం కోసం విద్యార్థులు, అధ్యాపక వర్గాలు అన్ని ప్రజాస్వామిక శక్తులతో కలసి సమైక్యంగా పనిచేయాలి.

# ఆపత్కాలంలో ఆపద్ధర్మ ప్రధాని నందా

గుల్జారీలాల్ నందా పేరు ఈ తరం వారికి చాలా మంది తెలియక పోవచ్చు. అయన భారత దేశానికి రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా భాధ్యతలను చేపట్టారు. పదవిలో ఉన్న ప్రధాని ఆకస్మికంగా మరణిస్తే, లోకసభ సభ్యులు మరో నేతను ఎన్నుకుని ఆ పదవిలో సదరు నేత చేరే వరకు తాత్కా లికంగా ప్రధాని పదవిని రాజ్యాంగం ప్రకారం నిర్వహించే పదాధికారిని ఆపద్ధర్మ ప్రధాన మంత్రి అంటారు. అలా నందా మొదటి సారి 1964 లో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మరణం తరువాత13 రోజులు (27 మే 1964 - 9 జూన్ 1964)బీ రెండవసారి 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణం తరువాత (11 జనవరి 1966 - 24 జనవరి 1966) 13 రోజులు ఈ పదవిని చేపట్టారు. గుర్జారీలాల్ నందా (జూలై 4, 1898 - జనవరి 15, 1998) నిబద్ధత కలిగిన జాతీయ రాజకీయ నాయకుడు, ఆర్థికవేత్త. కార్మిక సమస్యలపై ప్రత్యేకంగా కృషిచేసిన వ్యక్తి. రెండు పర్యాయములు భారతదేశ తాత్కాలిక ప్రధాన మంత్రిగా నెల రోజుల లోపే పదవిలో ఉన్నారు. రెండు సందర్భాలలోనూ లోకసభలో మెజారిటీ సభ్యులు కలిగి ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, లోకసభ నాయకుడిని అంటే ప్రధాన మంత్రిగా కొత్త నేత ఎన్నిన్నుకునే వరకు ఈ రెండు సందర్భాలలో దేశ మలి రాష్ట్రపతి సర్వెపెల్లి రాధా కృష్ణన్ చేత ప్రమాణ స్వీకారం చేయించ బడి, పరిపాలన బాధ్యతలు చేపట్టారు.1997లో అతనికి భారత రత్న పురస్కారం స్వీకరించారు. గుల్జారీలాల్ నందా 1898 జూలై 4న బ్రిటిష్ ఇండియాలో అవిభాజ్య పంజాబ్ ప్రాంతములోని సియాల్‌కోట్ (ప్రస్తుతము పంజాబ్ (పాకిస్తాన్)లో ఉన్నది) పంజాబీ హిందూ కుటుంబంలో జన్మించారు. లాహెూర్, అమృత్‌సర్, ఆగ్రా, అలహాబాద్ లలో విద్యాభ్యాసం చేసారు. ఆయన1920–1921 వరకు ఈయన అలహాబాద్ విశ్వవిద్యాలయములో కార్మిక సమస్యలపై పరిశోధన చేశారు. 1921 లో బొంబాయిలోని నేషనల్ కాలేజీలో ఆచార్య పదవిని పొందారు. అదే సంవత్సరము బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్య మములో పాల్గొన్నారు. 1922లో అహమ్మదాబాద్ టెక్స్టైల్ కార్మిక సంఘము కార్యదర్శిగా చేరి 1946 వరకు అందులోనే కొనసాగారు. 1932లో సత్యాగ్రహము చేసి జైలు కెళ్లారు.



మరలా 1942 నుండి 1944 వరకు జైలులో గడిపారు. రిజిస్టరు కాబడిన "అలహాబాదు విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషన్" విడుదలచేసిన 42 సభ్యుల జాబితాలో "గర్వపడ వలసిన పూర్వ విద్యార్థి" గా గౌరవింప బడ్డారు. 1937లో బ్రిటిష్ ప్రభుత్వంలో బొంబాయి శాసనసభకు ఎన్నికైనారు. తరువాత 1937 నుండి 1939 వరకు బొంబాయి ప్రభుత్వంలో పార్లమెంటు సెక్రటరీగా (కార్మిక, ఎక్సైజ్ శాఖలు) సేవలనందించారు. 1946 నుండి 1950 వరకు బొంబాయి ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు అతను రాష్ట్ర శాసనసభలో కార్మిక వివాదాల బిల్లును ప్రవేశపెట్టడంలో విజయవంతంగా నాయకత్వం వహించారు. కస్తూర్బా మెమోరియల్ ట్రస్టులో ఒక ట్రస్టీగా తన సేవలను అందించారు. హిందూస్థాన్ మజదూర్ సేవక్ సంఘ్ కు సెక్రటరీగా, బొంబాయి హౌసింగ్ బోర్డుకు చైర్మన్‌గా పని చేశారు. జాతీయ ప్లానింగ్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. "ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్" ను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించి, తరువాత ఆ సంస్థకు అధ్యక్షునిగా భాధ్యతలు చేపట్టారు. 1947లో నందా జెనీవా, స్విడ్జర్లాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సభలకు ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ సమావేశంలో "ఫ్రీడం ఆఫ్ అసోసియేషన్ కమిటి"లో పనిచేస్తూ, స్వీడన్, ఫ్రాన్స్, స్విడ్జర్లాండ్, బెల్జియం, యు.కె దేశాలను సందర్శించి ఆ దేశాలలో గల కార్మికులు, వారి గృహ పరిస్థితులను అధ్యయనం చేసారు. మార్చి 1950లో భారత ప్లానింగ్ కమీషన్ లో వైస్ చైర్మన్ గా చేరారు. 1951 సెప్టెంబరులో అతను భారత ప్రభుత్వంలో ప్లానింగ్ మంత్రిగా నియమింప బడ్డారు. ఆయనకు వ్యవసా యం, విద్యుత్ శాఖలను కూడా అదనంగా కేటాయించారు. 1952 సార్వత్రిక ఎన్నికలలో బొంబాయి నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి ప్లానింగ్, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు మంత్రిగా నియమితుడయ్యారు. 1955లో సింగపూర్‌లో జరిగిన ప్లాన్ కన్సల్టేటివ్ కమిటీకి భారతీయ ప్రతినిధులకు నాయకత్వం వహించారు. నందా 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నిక అయి కార్మిక, ఉపాధి, ప్లానింగ్ శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసారు. 1959 లోజెనీవా జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో పాల్గొన్నారు. తరువాత ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మంగా భాధ్యతలు చేపట్టారు. 1959లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, యుగోస్లేవియా, ఆస్ట్రియా దేశాలకు పర్యటించారు. నందా 1962 ఎన్నికలలో లోక్‌సభకు గుజరాత్ లోని శంబర్ కాంత నియోజకవర్గం నుండి తిరిగి ఎన్నికయ్యారు. సామ్యవాద నిర్మాణం కోసం కాంగ్రెస్ ఫోరం ప్రారంభిం చారు. 1962–1963 కాలంలో కార్మిక, ఉపాధి శాఖలకు కేంద్రమంత్రిగాను, 1963 - 1966 కాలంలో హెూం మంత్రిగానూ పదవులను చేపట్టారు. 1967,1971 లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని కైతల్ నియోజవవర్గం నుండి ఎన్నికైనారు. 1970–1971 కాలంలో రైల్వేశాఖకు కేంద్ర మంత్రిగా సేవలనందించారు. గుల్జారిలాల్ నందా రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో చైనాతో, పాకిస్తాన్‌తో యుద్ధం జరిగిన కీలకమైన సమయంలో సమయోచితంగా పదవి నిర్వహించారు. నందా 1998 జనవరి 15న తన 99వ యేట మరణించారు.

# సంఘ సంస్కర్త త్రిపురనేని

'కవిరాజుగా ప్రసిద్ధి చెందిన 'త్రిపుర నేని రామస్వామి (జనవరి 15, 1887 - జనవరి 16, 1943) న్యాయవాది, ప్రముఖ హేతువాద రచయిత, మనసా, వాచా, కర్మణా సంఘ సంస్కర్త. ప్రసిద్ధ కవి రాజుగా పిలువబడే ఆయన హేతువాదం, మానవతా వాదం తెలుగు కవిత్వం, సాహిత్యాల్లో లోకి మొదటి సారిగా ప్రవేశపెట్టిన కవిగా భావిస్తారు. త్రిపురనేని రామస్వామి 1887 జనవరి 15 న కృష్ణా జిల్లా, అంగ లూరు గ్రామంలో ఒక రైతు కుటుం బంలో జన్మించారు. నాటికే భారత దేశంలో ప్రచారంలో ఉన్న సామాజిక - మత సంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు. రాజా రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, గోవింద రనడే, దయానంద సరస్వతి మొదలైన వారి ఆదర్శాలను ప్రజల లోనికి తీసుకు రావడానికి ఉద్యమించిన వారిలో రామస్వామి ఒకరు. రామస్వామి రైతు కుటుంబములో పుట్టినా చిన్నప్పటినుడి సాహితీ జిజ్ఞాసతో పెరిగారు. 23వ యేట మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణుడైనా రు. అదే సంవత్సరము ఆయన పల్నాటి యుద్ధము ఆధారముగా "కారెంపూడి కదనం", మహాభారత యుద్ధము ఆధారముగా "కురుక్షేత్ర సంగ్రామం" రెండు నాటికలు రచిం చారు. 1911లో ఇంటర్మీడియట్ చదవడానికి బందరు లోని నోబుల్ కాలేజీలో చేరాక, అక్కడ అవధా నము చేసి తన సాహితీ నైపుణ్య మును, అద్భుతమైన జ్ఞాపకశక్తిని ప్రదర్శించారు. 1898లో పున్నమ్మను పెళ్ళి చేసు కున్నారు. 1910లో వారికి కలిగిన కుమారుడే ప్రఖ్యాత రచయిత, త్రిపురనేని గోపీచంద్.1914లో న్యాయ శాస్త్రం చదివేందుకు డబ్లిన్ వెళ్ళి, ఆంగ్ల సాహిత్యము, ఆధునిక ఐరోపా సంస్కృతి కూడా చదివారు. డబ్లిన్ లో చదువుతున్న రోజుల్లోనే అనీ బీసెంట్ ప్రారంభించిన హెూం రూల్ ఉద్యమంకు మద్దతు ఇవ్వ వలసినదిగా భారతీయులకు విజ్ఞాపన చేస్తూ కృష్ణా పత్రికలో అనేక రచనలు చేశారు. రామ స్వామి స్వాంతంత్ర్యోద్యము రోజు లలో ప్రజలకు స్ఫూర్తినిచ్చి ఉత్తేజ పరచే అనేక దేశభక్తి



గీతాలు రచిం చారు. 1917లో భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత కొన్ని సంవత్సరాలు మచిలీ పట్నంలో న్యాయవాద వృత్తి నిర్వహించారు. కానీ ఆయన ముఖ్య వ్యాసంగము సంఘ సంస్కరణే. స్మృతులు, పురాణాలు, వ్యవస్థీకృత మతము వలన వ్యాపించిన కుల వ్యవస్థ మీద, సామాజిక అన్యాయాల మీద ఆయన పూర్తి స్థాయి ఉద్యమము ప్రారంభించారు. 1922లో గుంటూ రు జిల్లా, తెనాలిలో స్థిరపడ్డారు. 1925లో తెనాలి పురపాలక సంఘ చైర్మనుగా ఎన్నికయ్యాడు. తెనాలి మున్సిపాలిటీ చైర్మెన్ గా ఉన్న పుడు, గంగానమ్మ కొలుపులలో నిర్వహించే జంతు బలిని నిషేధిం చారు. ఫలితంగా ఆయనను చైర్మను పదవి నుండి తీర్మానం ద్వారా తొలగించగా, వెంటనే జరిగిన ఎన్నికల్లో మళ్ళీ ఎన్నికై, తిరిగి చైర్మను అయ్యారు. జంతు బలులు మాత్రం సాగలేదు. 1938 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు. సూతాశ్రమం అనిపేరు పెట్టుకున్న ఆయన ఇల్లు రాజకీయ, సాహిత్య చర్చలతో కళకళలాడుతూ ఉండేది. సంస్కృత భాషలో ఉన్న పెళ్ళి మంత్రాలను తెలుగులోకి అనువ దించి, అచ్చులో సరళమైన వివాహ విధి అను పద్ధతిని తయారు చేసా రు. ఆయన స్వయంగా అనేక పెళ్ళిళ్లకు పౌరోహిత్యము వహించి జరిపించారు. ఆంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1943 జనవరి 16 న త్రిపురనేని రామ స్వామి మరణించారు. 1987 వ సంత్సరంలో భారతదేశ ప్రభుత్వము వారు ఆయన స్మారక చిహ్నముగా ఆయన పేరు మీద తపాళా బిళ్ళను జారీ చేయడం జరిగింది. ప్రజలను మేలుకొలిపే హేతువాద భావాలను వ్యక్తపరచడానికి సాహితీ రచనలను సాధనంగా త్రిపురనేని ఎంచుకున్నారు. రామ స్వామి తన ఆలోచనలను సాహి త్యం ద్వారా వ్యక్త పరచడమే కాక ఆచరణలో పెట్టడానికి కూడా ప్రయత్నించారు.

"వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడొ తెల్పుడీ
పూసి పోదుము మెడను వైతుము పూల దండలు భక్తితో"...

గేయం త్రిపురనేని రచనే... ఒకరుడు 'వేదమే' భగవ దుక్తమటంచు నుపన్యసించు నింకొకరుడు 'బైబిలే' భగవదుక్త మటంచును వక్కణించు, వేరొంకరుడు మా ' ఖొరాన్ ' భగవదుక్త మటంచును వాదులాడు, నీ తికమక లేల పెట్టెదవు? తెల్పగరాదె నిజంబు నీశ్వరా...మా మతం గొప్పదంటే కాదు మా మతం గొప్పదని వాదులాడే మతోన్మాదులను ఈసడిస్తూ రాశారు. సూత పురాణము, శంబుక వధ, సూతాశ్రమ గీతాలు, ధూర్త మానవ శతకము, ఖూనీ, భగవద్గీత, రాణా ప్రతాప్, కొండవీటి పతనము, కుప్పు స్వామి శతకం, గోపాల రాయ శతకం, పల్నాటి పౌరుషం, వివాహ విధి తదితరాలు త్రిపుర నేని ముఖ్య రచనలు. ఆయన సాహిత్య కృషిని గుర్తించి, ఆంధ్ర మహాసభ ఆయనకు కవి రాజు అనే బిరుదునిచ్చి గౌరవిం చింది. 1940లో గుడివాడ ప్రజా నీకము గజారోహణ సన్మానము చేసారు.

# కథా రచయితలకు మార్గదర్శకాలు చాసో కథలు

తెలుగు కథకు దిశానిర్దేశం చేసిన కొద్ది మంది ప్రముఖులలో చాసో ఒకరు. తెలుగు సాహిత్యంలో 'కథకులకి కథకుడు' అని పేరు ఆయన పేరెన్నిక గన్నారు. చాసో పూర్తి పేరు చాగంటి సోమయాజులు. "ఏలూరెళ్ళాలి "వాయులీనం" "కుంకుడాకు" "కుక్కుటేశ్వరము" చాసో పేరు చెప్పగానే మొదటగా గుర్తొచ్చే కథలు. ఈ నాలుగు కథలు ప్రధానంగా పేర్కొన్న బడినా, 1943–79 మధ్య కాలంలో చాసో రాసిన కథల నుంచి ఎంపిక చేసిన నలభై కథలతో విశాలాంధ్ర సంకలనం 'చాసో కథలు పేరున వెలువరించింది. మళ్ళీ మళ్ళీ చదువుకునే కథలు ఇవి. కొత్తగా కథలు రాయాలనుకునే వారికి చాసో కథలు మార్గదర్శకాలు. ఒక కథకు మరో కథకు ఏ మాత్రం పోలిక పరంగా సంబంధం లేక పోవడమనే అంశం ఆయనను గొప్ప కథకుడిని చేసింది. చాగంటి సోమయాజులు ( 1915, జనవరి 15 - 1994 జనవరి 1) ప్రముఖ తెలుగు రచయిత. ఆయన మొట్ట మొదటి రచన "చిన్నాజీ" 1942లో భారతి పత్రికలో ప్రచురితమైంది. ఆ తరువాత ఎన్నో కథలు, కవితలు రాశారు. ఆయన రాసిన కథల్లో పీడిత ప్రజల బాధలు, సమస్యలు, సమ కాలీన వ్యవస్థ అయన రచనలో ప్రధానంగా ఉన్నాయి. ఆయన రాసిన చాలా కథలు హిందీ, రష్యన్, కన్నడ, మరాఠి, మలయాళం, ఉర్దూ భాషలలోకి అనువదించ బడ్డాయి. 1968లో చాసో కథలుగా పుస్తక రూపంలో చాసో కథా సంకలనం వెలువడింది.1915 జనవరి 15 న శ్రీకాకుళంలో జన్మించిన చాగంటి సోమయాజులు తల్లితండ్రులు కానుకొలను లక్ష్మీనారాయణ శర్మ, తులసమ్మ. తర్వాత పెదతల్లి తులసమ్మకు దత్త పుత్రునిగా విజయ నగరం వెళ్ళారు. చాసో అయిదో ఫారం వరకు శ్రీకాకుళంలో చదివారు. విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్. ఎల్.సి. పూర్తి చేసి మహారాజా కళాశాల విజయ నగరంలోపై చదువులు చదివారు.కళాశాల విద్యార్థిగానే ఆయన కవితా రచనకు శ్రీకారం చుట్టారు. తోరుదత్, సరోజినీ నాయుడుల కవిత్వం, లియో టాల్‌స్టాయ్, మాక్సిం గోర్కీల కళాత్మక వ్యక్తీకరణ, ప్రగతిశీల మార్క్సిస్టు దృక్పథం చాసోను ప్రభావితం చేశాయి. సృజనాత్మక ప్రక్రియలైన కథ, కవిత్వం, రెండింటినీ దాదాపు ఒకే సమయంలో వ్రాస్తూ వచ్చినా, తర్వాతి కాలంలో ఆయన కథా రచనకే ప్రాధాన్య మిచ్చారు. అచ్చయిన చాసో తొలి కవిత 'ధర్మక్షేత్రము' (భారతి : 1941 జూన్), కాగా తొలి కథ చిన్నాజీ (భారతి: 1942). చాసో కథల రెండో కూర్పు విశాలాంధ్ర ప్రచురణాలయం 1983లో ముద్రించింది. ఇందులో మొత్తం 40 కథలున్నాయి. అభ్యుదయ రచయితల సంఘం స్థాపించిన వారిలో చాసో ఒకరు. ఆయన నిత్యజీవితంలో చాలా ఆదర్శాల కోసం పనిచేసారు. అభ్యుదయ సాహిత్యోద్యమ వేదిక, అభ్యుదయ రచయితల సంఘం మొదటి మహాసభలు తెనాలిలో 1943లో జరిపారు. కన్నుమూసే వరకూ ఆయన 'అరసం'లోనే ఉంటూ కార్యకర్తగా నాయకునిగా తెలుగునాట అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి విశేష సేవలందించారు. చాసో 1994 జనవరి 1న మరణించారు. మరణానంతరం తన భౌతిక కాయాన్ని మెడికల్ కాలేజీకి పరిశోధనల నిమిత్తం ఇమ్మని కోరటం ఆయన అభ్యుదయ జీవన దృక్పథానికి నిదర్శనం. చాసో కథల్లో ఉన్న మనుషులకి అంటే ప్రధాన పాత్రలకి ఆవేశాలుండవుబీ కామం, ప్రేమ, ఈర్ష్య, క్రోధం, ఇలాంటి ఉద్రేకాలుండవు. వాళ్ళు ఏ కోరికకీ లొంగిపోరు ఒక్క బతకాలనే కోరిక తప్ప. మనిషి సుఖంగా బతకాలంటే ఏం చెయ్యాలో చాసో పాత్రలు అన్యాపదేశంగా వివరిస్తాయి. సుఖం దానంతట అది రాదు. సుఖం నువ్వు చేసుకునేది. అది అదృష్టం వల్లో, మరో సదుపాయం వల్లో వచ్చే వొస్తువు కాదు. ఆలోచనల వల్ల, లౌక్యం వల్ల, చాకచక్యం వల్ల మాత్రమే సౌఖ్యం సాధ్యం. నీతి, స్నేహం, న్యాయం, ధర్మం ఇవి నిజాలు కావు. కాని ఇవి ఉన్నాయని తెలివితక్కువ వాళ్ళు నమ్ముతారు. అవి నిజంగా ఉన్నాయని నువ్వు నమ్మేవో నువ్వూ లోకంలో నానా కష్టాలూ పడే వాళ్ళలో చేరిపోతావు. ఇలా చాసో కథల లో పాత్రల ద్వారా చెపుతారు. తెలుగు కథా విమర్శకులలో చాసోని మెచ్చుకున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. వేళ్ళ మీద లెక్కపెట్ట దగిన పదిమంది తెలుగు కథానికా రచయితలలో చాసో పేరుంటుందని రోణంకి అప్పలస్వామి కితాబిచ్చారు.

# డివైఎఫ్ఐ, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** సంక్రాంతి సందర్భంగా గుంతకల్లు పట్టణం సిఐటియు కాలనీ, మరియు తిలక్ నగర్ ప్రాంతాలలో రెండు రోజులపాటు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది ... సంక్రాంతి సంబరాలు సందర్భంగ డివైఎఫ్ఐ మరియు ఐద్వా మహిళసంఘం,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కార్యదర్శివర్గం సభ్యుడు జగ్గలి రమేష్, సాకే నాగరాజు, రంగమ్మ, మరియు డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, మాట్లాడుతూ యువకులు మరియు యువతులు ఆటల పోటీలు మానసిక ఉత్సాహాన్ని ఇస్తాయని కాబట్టి మొదటి ప్రాధాన్యత క్రీడలకి ఇవ్వాలని దేశంలో ఉన్న యువతీ యువకులు మద్యంకు బానిసై డ్రగ్స్ , సెల్ ఫోన్ కి బానిసై వీటి వల్ల మానసిక మరియు శరీర దృఢత్వాన్ని కోల్పోతూ చెడు వ్యసనాలు బారినపడి సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నారు కాబట్టి యువతీ యువకులు ఆటల పోటీలలో పాల్గొని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే యువతి యువకులు గా ఉండాలని తెలియజేశారు రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడలు నిర్వహించడం చాలా సంతోషదాయకం అని యువతీ యువకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రాము నాయక్, పట్టణ కమిటీ నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్లా, సూరి,షాష, జాకీర్, జ్యోతి, లక్ష్మీబాయి, సుగుణ, ఖాదర్, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు అబ్దుల్లా, షణ్ము, మున్నా, సుదీప్ ,విక్రమ్ ,ఉష మరియు కాలనీ ప్రజలు,పిల్లలు పాల్గొనడం జరిగింది

# సినీ నటుడు యస్వీ ప్రసాద్ యాదవ్ పాత్రలకు మరణం లేదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ %+%.ఆమ్లెట్ మస్తాన్ యాదవ్

ఎస్వీ ప్రసాద్ స్మారక రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న కళాకారులు




గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: గుంతకల్లు పట్టణంలో బుధవారం ఉదయం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నందు రంగస్థల నటుడు మరియు సినీ నటుడు స్వర్గీయ %బాం% ప్రసాద్ యాదవ్ 22వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి "యస్వీ స్మారక అవార్డుల ప్రధానానోత్సవ కార్యకమం జరిగింది. ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జి. ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ పాల్గొన్ని ప్రసంగిస్తూ యస్వీ రంగారావు, ఎన్టీఆర్. ఏఎన్నార్ సూపర్ స్టార్ కృష్ణ, కృష్ణంరాజు, కైకాల సత్యనారాయణ లాంటి నటులు గతించినప్పటికి వారు పోషించిన పాత్రలు గతించలేదని అలాగే రాయలసీమలోని కర్నూలు జిల్లా మద్దికెరలో 1945 లో జన్మించిన యస్వీ ప్రసాద్ యాదవ్ 7వ తరగతి నుండే నాటకాల వైపు ఆకర్షితుడై నాటక రంగప్రవేశం చేసి మాయల ఫకీరు గా కర్ణుడు గా. దుర్యోధనుడుగా భీముడుగా 46 సంవత్సరాలు తన నటన జీవితంలో ఆంధ్ర.తెలంగాణ. కర్ణాటక రాష్ట్రాల్లో వేలాది నాటక ప్రదర్శనలు ఇచ్చి జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం జరిగింది అన్నారు అలాగే ముద్దలమేనల్లుడు.భారత్ బంద్.నేనేరా పోలీస్.మధురనగరిలో. వార్ని%శీ%గ.భేతాల మాంత్రికుడు.వంటి పలు సినిమాల్లో నటించి సినీ దిగ్గజాలచే ప్రశంసలు పొందిన %బాం% ప్రసాద్ యాదవ్ పాత్రలకు కూడా మరణం లేదని పేర్కొన్నారు, యస్వీ ప్రసాద్ యాదవ్ నేటి తరం కళాకారులకు ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం రంగస్థల నటులు రిటైర్డ్ రైల్వే అధికారి సాంఘిక నాటక పాత్రధారి జబీబుల్లా కి,నక్షత్రకుడు పాత్రధారి అంథోని కి విశ్వ మిత్ర పాత్రధారి బి మస్తాన్ కి సత్య హరి చంద్రుడు పాత్రధారియం గోవింద్ కి స్వర్గీయ %బాం% ప్రసాద్ యాదవ్ రాష్ట్రస్థాయి స్మారక అవార్డులు అందజేశారు ఈకార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి %బా%.హరిప్రసాద్ యాదవ్. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంజి , రిటైర్డ్ తాసిల్దార్లు ఈవో రాముడు,చలపతి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కుల్లయప్ప. సీనియర్ కళాకారులు నరసన్న యాదవ్.ఎల్ సి హెచ్ సుధాకర్.రంగారెడ్డి. కథల గేరి వెంకటేశ్వర్లు. లక్ష్మీపతి. ఎలక్ట్రికల్ చంద్రశేఖర్. బషీర్ సాబ్.దివాకర్ శాస్త్రి. లింగమూర్తి.నీలకంఠ. నారాయణ స్వామి. రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు.



గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: గుంతకల్లు పట్టణంలోని బిఎస్పీ కార్యాలయంలో ఈరోజు ఉదయం 11 గంటలకు, ఉక్కు మహిళ, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి 69 వ జన్మదినం సందర్భంగా "కేక్"కట్ చేసి అందరికీ పంచి పెడుతూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి బైనేని శ్రీనివాసరాజు మాట్లాడుతూ"ఉక్కు మహిళ సర్వజన హితం కోసం, సర్వజన సుఖం కోసం ఆజన్మ బ్రహ్మచారిణిగా భారత రాజకీయాల్లో ప్రవేశించి భగవాన్ బుద్ధుని, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డా.అంబేద్కర్ ఆశయాల సాధనకు తన వ్యక్తిగత జీవితం, కెరీర్ ను వివాహాన్ని సైతం త్యాగం చేసి భారత రాజకీయాలలో పరివర్తన కొరకు పోరాడుతున్న వీర వనిత బెహన్ కుమారి మాయావతి ని, భారతదేశాన్ని పాలించడమే బహుజనుల అంతిమ లక్ష్యం అని అన్న మాన్యశ్రీ కాన్షీరామ్ ఆశయ సిద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ధీరశాలి, భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి దళిత బడుగు బలహీన వర్గాలకే కాకుండా సర్వజనహితంకోరి అనేక సంక్షేమ పథకాలను అందరికీ పంచి ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరుగాంచిన అసలైన రాజకీయ చతుర్వేది కుమారి మాయావతి ని "కొనియాడారు ఈ కార్యక్రమంలోబహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు దేవర కురువ శివన్న, శ్రీమతి ఎం. జామిని, చిన్న పౌల్ రాజు, బైనేని దేవయ్య, సిరి శెట్టి పరశురాముడు, వై. ఎర్రి స్వామి,యం ముద్దుకృష్ణ, పప్పూరు చంద్ర, ఆఫీస్ కాజా బందే నవాజ్, సాదిక్,బాలు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్



**గుంతకల్లు జనవరి 15 ప్రజాజ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు పట్టణ శివారులో రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక బి. టి పకీరప్ప భవన్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకుడు రియల్ ఎస్టేట్ బి.పాలచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ శివారులలో ఉన్నటువంటి కసాపురం, కోనకొండ్ల,ఆలూరు, బైపాస్ రోడ్లలలో భూమి విలువ కన్నా ,విపరీతమైన రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు.ఈ మధ్యకాలంలో రెవెన్యూ మంత్రి సత్య ప్రసాద్ మాట్లాడుతూగత ప్రభుత్వం నరసరావుపేటలోఒక యకరం కోటి రూపాయలు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం జరిగిందని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ చార్జీలు యకరం రూ.20 లక్షల రూపాయలకు తగ్గించామని చెప్పడం జరిగిందన్నారు.గుంతకల్లు శివారులో గజం రూ. 2 వేలు నుంచి రూ. 3 వేలు ఉంటే రిజిస్ట్రేషన్ చార్జీలు మాత్రం నాలుగువేలకు పైగా ఉందన్నారు.గుంతకల్లు నడిబొడ్డున రేట్లు అట్లాగే ఉండాలని వాటిని పెంచకూడదని,శివారులో రిజిస్ట్రేషన్ ధరలు అధికంగా ఉండడంవల్ల ఏ విధంగా పట్టణాభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని ఏదైనా అభిప్రాయాలు ఉంటే తెలియజేయాలని చెప్పడం జరిగిందన్నారు.ఈ విషయంపై రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్ డి ఓ, ఎం ఆర్ ఓ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సిపిఐ, రాజకీయ నాయకులు, రియల్టర్లు, మెమోరాండం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్,ఏ ఐ టి ఈసి మండల అధ్యక్షులు బి. సురేష్, రియల్ ఎస్టేట్ నాయకులు రామప్ప, వెంకటేష్, కృష్ణారెడ్డి, సోమశేఖర్, హరి, రామాంజి, క్యాంటీన్ జిలాన్, శివన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, ఏఐఎస్ఎఫ్ వి. వినోద్ కుమార్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య, సిపిఐ నాయకులు దేవేంద్ర, ఎన్. కోటాల భాష, దౌలా భాయి తదితరులు పాల్గొన్నారు.

## మాల ధారణ భక్తాదులకు పామిడి హైవేఅయ్యప్ప స్వామి దేవాలయం నందు అన్నదానం



ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి అనంతపురం జిల్లా పామిడి పట్టణం పామిడి బైపాస్ నందు అయ్యప్ప స్వామి దేవస్థానం లో శివ స్వాములకు మరియు మాలా ధరించిన భక్తాదులకు మండల రోజులు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరపబడును

## గుమ్మనూరు జయరాం సమక్షంలో ముగ్గులు పోటీలు





**ప్రజా జ్యోతి.. రిపోర్టర్...కృష్ణ** సంక్రాంతి పండుగ గుమ్మనూరు గ్రామంలో గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో గుమ్మనూరు గ్రామ ప్రజల సమక్షంలో ముగ్గురు పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం మరియు సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి గుమ్మనూరు శ్రీనివాసులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అనంతరం ముగ్గుల పోటీలో గెలిచిన వారికి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు .... ఇట్లు రామరాజు పల్లి... గుత్తి... రిపోర్టర్ కృష్ణ ఆచారి

## సంక్రాంతి ఒక పండుగ మాత్రమే కాదు నిజం కూడా ఉంది గంగిరెద్దుల కథ




**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** సంక్రాంతి సమయంలోబసవన్న ( ఎద్దు ) ని సంప్రదాయగా తీసుకొస్తారు అలా మన ఇంటి ముందు కి ఆ బసవన్న ఆడుతుంటే మన ఇంటి ముంగిళ్లలో సంక్రాంతి శోభ కలుగుతుంది ఇలా బసవన్నని తీసుకురావడం వెనుక ఓ చిన్న కథ ఉంది. అది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు అందరూ వారి పొట్ట కూటి కోసం ఇలా వస్తారు అనుకుంటారు అది నిజమే కానీ ఆ నిజం వెనుక ఒక పరమార్థం ఉందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు బలంగా ఉండే ఎద్దులనే గంగిరెద్దులుగా వాడతారు గంగిరెద్దు ఎంత బలిష్టంగా ఉంటుందో అంతా పనిచేస్తుంది సోమరిగా ఎంతమాత్రం ఉండదు అదే కాదు ఎద్దు శివుని వాహనంగా పూర్తి ధర్మస్వరూపం గా భావిస్తారు అసలు సంక్రాంతి అంటే రైతు పండుగ తొలిసారి చినుకు పడిన నాటి నుంచి పంట ఇంటికి వచ్చేవరకూ రైతుకు అండగా శ్రమించే ఎద్దు సంక్రాంతి వేళ తానే స్వయంగాఇంటి ముందుకు భిక్షకు వస్తుంది అంటే మీకు ఇంత కష్టపడి ధాన్యం పండించింది నేనే అనే అహంకారం ఎంతమాత్రం ఉండదు అని చాటి చెబుతునట్టు ఒకప్పుడు బసవన్న ఇంటి ముందుకు వస్తే వారికి తోచిన దక్షిణ ఇచ్చి ఇంట్లో పాతవి ఏమైనా బట్టలు ఉంటే ఇచ్చేవారు లేకుంటే దోసిట్లో బియ్యం అయిన దానం చేసేవారు మన పెద్దల కాలంలో వాళ్ళు చేస్తున్నట్టు ఇప్పుడు కూడా చాలా మంది చేస్తున్నారు కానీ ఇదివరకు అంతగా వారిని పట్టించుకోవడం లేదు వారు వచ్చేది సంవత్సరానికి ఒకసారి కాస్త బియ్యం పది రూపాయలు ఇస్తే మన ఇంట్లో సంపద తరిగిపోదు కాని ఇచ్చి మన సంస్కృతిని, సాంప్రదాయాన్ని కాపాడమని అంతే ... ఇట్లు రామరాజు పల్లి గుత్తి రిపోర్టర్ కృష్ణ ఆచారి సంక్రాంతి శుభాకాంక్షలు

## గుంతకల్ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: వన గోంది విజయలక్ష్మి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వనకుంది విజయలక్ష్మి గుంతకల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజ లు సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో ఇది సంపదతో ఉండాలని కనుమ సంక్రాంతి పండుగలు సంతోషంగా జరుపుకోవాలని ముంగిళ్లలో మెరిసే రంగవల్లులు , తెలుగుదనాన్ని తట్టిలేపే బంగారు తల్లులు , బసవన్నల ఆటపాటలు , సంక్రాంతి సరదాలతో ఈ కనుమ కమ్మని అనుభూతులను అందించాలని కోరుకొంటూ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# లోలుగులో అలరించిన కోడెబళ్ళు పోటీలు





**ప్రారంభించిన జెడ్పీటీసీ లోలుగు కాంతారావు**
**ఉత్సాహంగా పాల్గొన్న యువతరం**
**అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు**

**పొందూరు , జనవరి 15 :** సంక్రాంతి , కనుమ పండుగ సందర్భంగా లోలుగు గ్రామంలో నిర్వహించిన కోడేబళ్లు పందేరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.హిందూ ,సాంస్కృతిక పద్ధతిలో పురాతన పల్లె సంస్కృతిని తలపించే రీతిలో ప్రతీ ఏటా ఇక్కడ రైతులు వేడుకగా ఈ పోటీలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఎటువంటి రక్తపాతం , గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో గ్రామస్తులే అన్ని ఏర్పాట్లు చేసి ఈ పందేరాలను నిర్వహిస్తారు. బుధవారం నాడు కనుమ పండుగ సందర్భంగా జెడ్పీటీసీ లోలుగు కాంతారావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన ఈ పోటీలను చూసేందుకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా రైతులు



రైతులు తమ ఇంటి వద్ద ఎద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా యువకులు పరిగెడుతూ ఉంటే దాని వెనుక పరుగులు తీస్తూ ఉత్సాహంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీటీసీ లో లు గు లక్షుంనాయుడు , ఉప సర్పంచ్ లోలుగు చంద్ర రావు , గ్రామ పెద్దలు , యువకులు పాల్గొన్నారు .

## కొత్తూరులోని పలు దేవాలయాలను సందర్శించిన
# ఎపి ఎండోమెంట్ కమిషనర్ , ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ





**కొత్తూరు జనవరి15,ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండలం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణకి గతంలో పలు దేవాలయాల అభివృద్ధి కొరకు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు విజ్ఞప్తి చేయడం జరిగింది, తులసి వరప్రసాద్ విజ్ఞప్తి మేరకు దేవాలయాలను, సీసీ రోడ్డులు సాంక్షన్ చేయించిన ఎండోమెంట్ కమిషనర్ ,ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ ఈ రోజు ఆ దేవాలయాలను,రోడ్లను పరిశీలించడం జరిగింది. గతంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి దాదాపు 35 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్లు సత్యనారాయణ శాంక్షన్ చేయించడం జరిగింది.అలాగే ఇరపాడు గ్రామం మెట్టూరు బిట్ 3 దేవాలయానికి కోటి రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగింది. ఇప్పుడు దేవాలయాలు ఏ విధంగా ఉన్నాయి తెలుసుకోవడానికి ఆ దేవాలయంలో సందర్శించడం జరిగింది .అలాగే లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఆహ్వానం మేరకు కొత్తూరు లోని రామాలయాన్ని కూడా సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు తీర్థప్రసాదాలు స్వీకరించారు



అలాగే రామాలయ అభివృద్ధి కొరకు పలు సూచనలు చేయడం జరిగింది అలాగే తన వంతు కృషి కూడా చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు లోతుగెడ్డ లక్ష్మీనారాయణ, లోతుగెడ్డ ఇందిర రామ్, లోతుగడ్డ ఆనంద్, పడాల వెంకటకృష్ణ మొదలగువారు ఉన్నారు.

## రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి.
# వ్యవసాయం పనిలో బిజీ బిజీ

**పాలకొల్లు.ప్రజా జ్యోతి ( కొట్టి రామం.) జనవరి 15.** అందరూ అన్ని పనులు పక్కనపెట్టి ఆటవిడుపుగా సంక్రాంతి పండుగ ఆనందంలో మునిగితేలుతుంటే మన రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కనుమ పండుగ రోజయిన బుధవారం వ్యవసాయం పనిలో బిజీ బిజీ అయ్యారు.ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం గల పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు రాష్ట్రానికి మంత్రి అయినా సామాన్య రైతే, రాష్ట్రంలో మంత్రి పదవిలో ఉన్నప్పటికీ సామాన్య రైతుగా స్వయంగా స్వంత పొలం పనులు చేస్తుంటారు. రాష్ట్ర మంత్రి బాధ్యతలతో క్షణం తిరుగులేకుండా ఉన్న నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించారు వెనువెంటనే సీఎం చెక్కుల పంపిణీ, తరువాత శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. బుధవారం ఉదయాన్నే స్వంత ఊరు ఆగర్తిపాలెం వెళ్లారు. గ్రామంలో ఉన్న పొలంకి వెళ్లి వరి చేలకు మందును స్ప్రే చేశారు.. ఇప్పుడే కాదు మొదటినుంచి పొలం పనులు చేసుకోవడం రామానాయుడుకు ఇష్టం. రాజకీయాలలో ప్రజలతో మమేకమయినట్లే వ్యవసాయం లో రైతు కూలీలతో కలిసి మమేకమవుతుంటారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో చదువుతున్నా నరసాపురం వై యన్



ఆయన వ్యవసాయ పనులు మాత్రం మానలేదు.బుజం మీద స్ప్రేయర్ తో మందు పిచికారీ చేస్తున్న మంత్రి రామానాయుడుతో ఈ సందర్భంగా ముచ్చటించగా వ్యవసా యం అంటే తనకు ఎంతో ఇష్టమని మంత్రిగా సమయం దొరకని స్థితిలో నేడు సంక్రాంతి కనుమ రోజున కొంత తీరిక సమయం చూసుకుని పొలంకు వచ్చానన్నారు. పని కష్టం ఎప్పటికప్పుడు మర్చిపోకుండా రైతు కూలీలతో కలిసి వరి చేనుకు మందు స్ప్రే చేయడం

కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నా వ్యవసాయం స్వంతంగా చేస్తూ వరిలో ఏకరానికి 55 నుండి 60 బస్తాలు దిగుబడి సాధించడమే కాక ఆక్వా సాగులో కూడా మంచి ఫలితాలు సాధించే వారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికలలోను వరుసగా ఎమ్మెల్యేగా గెలిచినా నేడు మంత్రి పదవిలో ఉన్నా రైతు బిడ్డగా తనకు నిజమైన సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రైతులందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని సంక్రాంతి పర్వదినమున పంట గట్టుపై భగవంతుడుని కోరుకుంటున్నానని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## జోరుగా కోడిపందాలు. విచ్చలవిడిగా గుండాటలు.నామ మాత్రంగా అధికారుల ప్రకటనలు.



**పోడూరు, జనవరి 15,ప్రజాజ్యోతి న్యూస్.** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలో కోడి పందాల జోరు కొనసాగుతోంది. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం, పాలకొల్లు నియోజకవర్గంలో పోడూరు, గుమ్మలూరు, వద్దిపర్రు, మట్టపర్రు, జగన్నాధపురం, మార్టేరు, ఆలమూరు పలు గ్రామాల్లో సోమవారం నుండి గుండాటలు,కోడి పందేల బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి.సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోళ్లకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో కోళ్ల కొనుగోళ్లు అధికంగా జరుగుతున్నట్లు సమాచారం. ప్రత్యేక ఆహార పదార్థాలతో పెంచుతున్న కోళ్ల పెంపకం దారులు ఒక్కో పుంజుకు రూ.10 వేల నుంచి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. బెట్టింగులు పెద్ద మొత్తంలో జరుగుతుండగా ఆ మేరకు కోళ్లపై పెట్టుబడి పెట్టేందుకు పందెం రాయుళ్లు వెనుకడుగు వేయడం లేదని తెలుస్తోంది.ఈ మూడురోజుల్లో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ప్రజల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికి కోడిపందేలు, గుండాటలు అరికట్టక పోతే పేదలు, మధ్యతరగతి కుటుంబాలు విచ్చిన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అధికారులు వెంటనే స్పందించి జూదాలు, పందేలు అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా పొందూరు లో కోడేబళ్ళు

**- కేరింతలు కొడుతూ పోటీలలో పాల్గొన్న యువకులు**
**- అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజానీకం**



**పొందూరు, జనవరి 15:** సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడల్లో భాగంగా హిందూ సాంస్కృతిక సాంప్రదాయ పద్ధతిలో పొందూరు మండల కేంద్రంలో కోడెబళ్ళు పోటీలను ఘనంగా నిర్వహించారు. పురాతన పల్లె సంస్కృతిని ప్రతీ ఏటా కనుమ రోజున రైతులు వేడుకగా జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీ. రైతులు తమ ఇళ్ళ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించారు. పాడిపంటలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రత్యేకంగా పూజించి , కోడెబళ్ళు పోటీలకు తీసుకువచ్చారు. ఈ కొడెబళ్ళు పోటీలను చూసెందుకు



పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ముందుగా యువకులు పరిగెడుతుంటే వారి వెనుక ఎద్దులు పరుగులు తీసే ఈ పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శ్రీనివాస రావు, గాడు నాగరాజు , అనకాపల్లి శివ కుమార్ ,అనకాపల్లి గోపి , నాగవంశ కుల పెద్దలు , యువకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుస్తుల పంపిణీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ**



**పొందూరు , జనవరి 15 :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయ ప్రాంగణం వద్ద సంక్రాంతి , కనుమ పండుగ సందర్భంగా నిరుపేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలన్నారు. నిరుపేదల ముఖాల్లో పండగ పూట ఆనందం నింపడంలో ఒక సంతృప్తి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రాజారావు , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రాణాలకు ముప్పు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత - సిపిఐ,ప్రజా,రైతు సంఘాలు

పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక గాంధి పార్క్ ఎదురు ఎర్పాటు చేసిన దీక్ష శిబిరంలో సిపిఐ,ప్రజా,రైతు సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన దర్న నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని గత 50 రోజులుగా ఢిల్లీ నగరంలో ఆమరణ దీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దలేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వంమే పూర్తి బాధ్యత వహించాలని కేంద్రాన్ని హెచ్చరించారు. దలే వాల్ ఆమరణ దీక్ష పోరాటానికి మద్దతుగా పల్నాడు జిల్లా నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద మంగళవారం నాడు సంఘీభావ దీక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ , ప్రజా,రైతు సంఘాలతో కలసి పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయమని మాత్రమే పోరాటం జరుగుతుందని, దలేవాల్ ఆమరణ దీక్ష దేశంలోని రైతాంగం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ దీక్షకు పూనుకోవడం జరిగిందని, రైతులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రశ్నించడానికి వచ్చిన రైతాంగాన్ని పోలీసులతో లాఠీలతో ఉద్యమాన్ని అణచివేయడానికి చూస్తున్నారని దేశ రైతాంగం కన్నెర్ర చేస్తే మోడీ లాంటి నియంతలు కాలగర్భంలో కలిసిపోతారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎముకలు కోరికే చలిలో కూడా వెన్ను చూపకుండా 750 మంది పైగా రైతుల ప్రాణాలు పోయినా కూడా వెనుతిరగకుండా 13 నెలలపాటు జాతీయ రహదారులను దిగ్బంధం చేసి చారిత్రక వీరోచిత పోరాటం చేసి దేశ ప్రధాని చేత ప్రజలకు రైతాంగానికి క్షమాపణలు చెప్పించిన ఘనత రైతులకే దక్కుతుందని కొనియాడారు. దేశానికి నేను కాపలాదారునని చెప్పుకుంటున్న మాటల మాంత్రికుడు నరేంద్ర మోడీ రైతులతో పాటు దేశ ప్రజలను మోసం చేస్తూ నిజానికి అదాని,అంబానీ ఆస్తులకు కాపలకాస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను సంస్థలను అడ్డగోలుగా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రైవేట్ పరం చేస్తూ, దేశంలోని వ్యవసారంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్న కుటిల యత్నాలను రైతాంగం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను దేశ రైతాంగం చారిత్రాత్మకమైన పోరాటం ద్వారానే నిలువరించగలిగామని ఆయన తెలిపారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర కూడా రైతు సంఘాల మద్దతు,పోరాటాలతో ప్రముఖ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దలైవాల్ లాంటి వీరుల పోరాట ఫలితంగా రైతుల పంటకు చట్టబద్ధత సాధించి తీరుతామని అన్నారు. రైతాంగం చేస్తున్న పోరాటాలపై కేంద్ర ప్రభుత్వం అణిచివేత చర్యలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, దలైవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, ప్రముఖ న్యాయవాది సీజే ప్రతాప్ సహాయ కార్యదర్సులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి షేక్ గని, సుబాబుల్ జామాయిల్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనిమి రెడ్డి, సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్.కె.జిలానీ మాలిక్,వినుకొండ సిపిఐ కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు,చిలకలూరిపేట ఏరియా సీపీఐ ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు,నరసరావుపేట సీపీఐ కార్యదర్శి సత్యనారాయణ రాజు, పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.సుబ్బా రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యం.నాగేశ్వరరావు,సీపీఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య,అప్పరాజు పవన్,చిన్న జాన్ సైదా,శ్రీనివాసరెడ్డి, జక్రం తదితరులు పాల్గొని సంఘీవ భావం తెలియజేశారు.

# అశ్రునయనాలతో డిఎస్పి రత్తయ్య అంతిమయాత్రలు

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** డిఎస్పి మద్దులూరి రత్తయ్య 54 సం.లు మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి సంతాపం తెలిపారు జిల్లా ఎస్పీ ఆదేశాలతో జనవరి 15న బుధవారం బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం సురవరపల్లి గ్రామంలో జిల్లా పోలీస్ అధికారులు పోలీస్ లాంచనాలతో డిఎస్పి రత్తయ్య అంత్యక్రియలు నిర్వహించారు చీరాల డిఎస్పి మోయిన్ ఇతర జిల్లా పోలీస్ అధికారులు రత్తయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు అశ్రు నయనాలతో రత్తయ్య పార్థివ దేహం ఉన్న పేటికను భుజాలపై ఎత్తుకొని చీరల డిఎస్పి అంతిమయాత్రలో పాల్గొన్నారు రత్తయ్య మృతి పట్ల జిల్లా ఎస్పీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సమర్థవంతంగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చినారు యద్దనపూడి మండలం సురవరపల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో మద్దులూరి ఇజ్రాయిల్ శాంతమ్మ దంపతులకు జన్మించిన రత్తయ్య పోలీసు వ్యవస్థలో అడుగుపెట్టాలని ఒక దృఢ సంకల్పంతో కష్టపడి 1995 సం లో గుంటూరు రేంజ్ ఏస్.ఐ గా ఉద్యోగం సాధించారు నెల్లూరు జిల్లా వాకాడ పోలీస్ స్టేషన్లో మొదట పోస్టింగ్ విధులు నిర్వహించారు 2009 లో ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది నెల్లూరు, పల్నాడు జిల్లాలో విధులు నిర్వహించారు 2024 లో సెప్టెంబర్ లో డి.ఎస్.పి గా పదోన్నతి పొంది ప్రస్తుతం మంగళగిరి డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు గత కొంతకాలంగా డయాలసిస్ సమస్యతో బాధపడుతున్న రత్తయ్య గుంటూరులోని రమేష్ హాస్పటల్లో



చికిత్స పొందుతూ జనవరి 13న సోమవారం రాత్రి సుమారు11 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు స్వగ్రామంలో వుంచిన పార్థివ దేహానికి పోలీస్ అధికారులు ప్రజా ప్రతినిధులు బంధువులు శ్రేయోభిలాషులు నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అంతిమయాత్రలో చీరాల డీఎస్పీ మోయిన్ యద్దనపూడి ఎస్సై రత్నకుమారి ఆర్ఎస్ఐ కళ్యాణ్ ఇతర పోలీసు అధికారులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## సినీ నటుడు యస్వి ప్రసాద్ యాదవ్ పాత్రలకు మరణం లేదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్



**గుంతకల్లు జనవరి 15 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** పట్టణంలో బుధవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నందు రంగస్థల నటుడు మరియు సినీ నటుడు స్వర్గీయ ఎస్ వి ప్రసాద్ యాదవ్ 22వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి "యస్వీ స్మారక అవార్డుల ప్రధానానోత్సవ కార్యక మం జరిగింది. ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరే ంషన్ డైరెక్టర్ జి. ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ గారు పాల్గొన్ని ప్రసంగిస్తూ యస్వీ రంగారావు, ఎన్టీఆర్. ఏఎన్నార్ సూపర్ స్టార్ కృష్ణ, కృష్ణంరాజు, కైకాల సత్యనారాయణ లాంటి నటులు గతించినప్పటికి వారు పోషించిన పాత్రలు గతించలేదని అలాగే రాయలసీమలోని కర్నూలు జిల్లా మద్దికెరలో 1945 లో జన్మించిన యస్వీ ప్రసాద్ యాదవ్ 7వ తరగతి నుండే నాటకాల వైపు ఆకర్షితుడై నాటక రంగప్రవేశం చేసి మాయల ఫకీరు గా కర్ణుడు గా. దుర్యోధనుడుగా భీముడుగా 46 సంవత్సరా లు తన నటన జీవితంలో ఆంధ్ర.తెలంగాణ. కర్ణాటక రాష్ట్రాల్లో వేలాది నాటక ప్రదర్శనలు ఇచ్చి జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం జరిగింది అన్నారు అలాగే ముద్దలమే నల్లుడు. భారత్ బంద్,నేనేరా పోలీస్,మధురనగరిలో, వార్ని%శీ%గ్,భేతాల మాంత్రికు డు వంటి పలు సినిమాల్లో నటించి సినీ దిగ్గజాలచే ప్రశంసలు పొందిన ఎస్ వి ప్రసాద్ యాదవ్ పాత్రలకు కూడా మరణం లేదని పేర్కొన్నారు.యస్వీ ప్రసాద్ యాదవ్ నేటి తరం కళాకారులకు ఆదర్శప్రాయం అన్నారు.అనంతరం రంగస్థల నటులు రిటైర్డ్ రైల్వే అధికారి సాంఘిక నాటక పాత్రధారి జబీబుల్లా కి,నక్షత్రకుడు పాత్రధారి అంథోని కి,విశ్వ మిత్ర పాత్రధారి బి మస్తాన్ కి, సత్య హరి చంద్రుడు పాత్రధారియం గోవింద్ కి, స్వర్గీయ ఎస్ వి ప్రసాద్ యాదవ్ రాష్ట్రస్థాయి స్మారక అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్. హరిప్రసాద్ యాదవ్. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంజి,రిటైర్డ్ తాసిల్దార్లు ఈవో రాముడు,చలపతి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కుల్లయప్ప, సీనియర్ కళాకారులు నరసన్న యాదవ్,ఎల్ సి హెచ్ సుధాకర్,రంగారెడ్డి, కథల గేరి వెంకటేశ్వర్లు, లక్ష్మీపతి,ఎలక్ట్రికల్ చంద్రశేఖర్,బషీర్ సాబ్,దివాకర్ శాస్త్రి, లింగమూర్తి,నీలకంఠ, నారాయణ స్వామి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షింపేట లో ఘనంగా కోడెబళ్ళు



**పొందూరు , జనవరి 15:** పొందూరు మండలం లక్షింపేట గ్రామంలో వైసిపి నేత చింతకాయల వాసు ఆధ్వర్యంలో కోడెబళ్ళు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ముందుగా యువకులు కేరింతలు కొడుతూ పరుగులు తీస్తుండగా వారి వెనుక ఎద్దులు పరుగులు తీస్తాయి. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామస్తులు ,రైతులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ధర్మవరం గ్రామంలో మురళిరాజు నివాసం వద్ద శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళిరాజు వారి కుటుంబ సభ్యులు మరియు వైసిపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## హరిదాసులు సత్కరించిన ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం హరిదాసు ను సత్కరించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయా కార్యక్రమాల్లో భాగంగా హరిదాసు ను సత్కరించ కోవలసిన బాధ్యత మన పై ఉందన్నారు ప్రతి ఏడాది ధనుర్మాసంలో ప్రతి గ్రామంలో హరిదాసులు గోవింద నామాలతో తెల్లవారుజామునుండే గ్రామాల్లో గోవింద నామాల స్మరిస్తూ వారి ఆధ్యాత్మిక భావంతో కొనసాగడం అభినందనీయమన్నారు హరిదాసులకు ఆదరణ కోల్పోకుండా వారికి సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు హరిదాసు కు ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి నగదు రెండు జతలు దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు పోకనాటి వెంకటేశ్వరరావు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు దొడ్డిపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.. బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధారణ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం రూపొందించిన పోస్టర్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని,విద్యార్థులకు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు.జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్ ,సొల్లుసురేందర్ ,శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్ముల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్,పుల్ల మల్లయ్య ,కొలగానీ సత్యం,రవి,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామం మురళి రాజు నివాసంలో గ్రామపంచాయతీ కార్మికులకు సంక్రాంతి సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమానికి ముదునూరి సీతారామరాజు ఎంపీటీసీ 3 నానిపల్లి చంటి పోకనాటి శేషగిరి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు గుమ్మిడి రామకృష్ణ దాడి పుత్తయ్య కొప్పిశెట్టి గంగబాబు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన ధనుర్మాస భజన కార్యక్రమం

**-చక్రీభజన లో పాల్గొన్న భక్తులు**

**మంథని :** ధనుర్మాసమును పురస్కరించుకొని స్థానిక శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజులపాటు నిర్విరామంగా నిర్వహించిన భజన మంగళవారం (అర్ధ రాత్రి ) వరకు నిర్వహించిన కార్యక్రమం "చక్రిభజన"తో ఘనంగా ముగిసింది. డిసెంబర్ 16 నుండి జనవరి 14 అర్ధ రాత్రి వరకు నెలరోజుల పాటు అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మకర సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని ఆలయంలో భజనపరులు పాలీలకు చెందిన భక్తులతో చక్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. చూడముచ్చటగా కొనసాగిన ఈ భజన కార్యక్రమంలో పట్టణంలోని వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. స్థానికంగా ఎంతో ప్రతిష్టాత్మకత కలిగిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో పది సంవత్సరం ధనుర్మాసంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ భజన కార్యక్రమంలో అవధానుల శ్రీనివాస్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం, మహావాది విజయ్ కుమార్, శ్రీరనీభట్ల నరహరి, అవధానుల రాజు, రామడుగు శ్రీనివాస్, శ్రీరనీభట్ల పురుషోత్తం, గట్టు లక్ష్మి రాజ్యం, విష్ణు దాస్, మారుపాక నాగన్న, బాపు, అవధానుల హరి, పల్లి సత్యనారాయణ, చొప్పకట్ల హనుమంతు, నల్లగొండ శ్రీనివాస్, రంగి శివకుమార్, అవధానుల మధు, మహావాది కృష్ణమోహన్, బొబ్బిలి శ్రీనివాస్, కొంతం మోహన్, రావికంటి మనోహర్, రేపాల సత్యనారాయణ, భద్రయ్య, మోహన్, బ్రహ్మం, తల్లం శ్రీనివాస్, గంగా శంకర్, జంబోజి రాజేశం, బండారి ప్రసాద్, చందు, ఒల్లాల విజయ్ కుమార్, కొమురవెల్లి కృష్ణమూర్తి, రావికంటి రమేష్, కొమురోజు శ్రీనివాస్, నాగేందర్, అవధానుల సరోజన, గట్టు మాధవి భక్తులు ఆలపించిన భజన భక్తులను మంత్రముగ్ధులను చేసింది.

## బోయిని పేటలో లక్ష్మీ దేవర బోనాల జాతర భారీ ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు

**మంథని :** మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయిన్ పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి బోనాల జాతర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వతాగగా బంతిపూలతో దేవాలయం చుట్టూ సువర్ణ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మీదేవికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. లక్ష్మి దేవర పట్నాలు వేసి అమ్మవారి బండారిని తీసుకొని ముడుపులు చెల్లించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున నిర్వహించే ఈ లక్ష్మి దేవర బోనాల జాతరకు వేలాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అమ్మవారి అండ తప్పకుండా ఉంటుందని అడిగిన వరాలు ఇచ్చే మహాలక్ష్మి దేవిగా అభయమిస్తుందని భక్తుల విశ్వాసం. అమ్మవారిని మొక్కుకోవడం వల్లే తనకు పోలీస్ కానిస్టేబుల్ గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని బోయిన్ పేటకు చెందిన యువతి గుండా ప్రసన్న ప్రజాక్రాంతి కి తెలియజేసింది. తాను కోరుకున్న విధంగా వివాహం జరిగిందని మొక్కుకున్న విధంగా తన మొదటి నెల జీతాన్ని అర తులం బంగారం రూపంలో అమ్మవారికి సమర్పించుకొని బోనమెత్తి మొక్కులు చెల్లించుకుందని ప్రసన్న తండ్రి గుండ రాజు తెలియజేశారు. కోరిన కోరికలు తీర్చుచుతూ అమ్మవారు తన మహత్యాన్ని నిరూపించుకుంటుందని భక్తులు నమ్ముతుంటారు.

# ఘనంగా మంత్రి సవితమ్మ జన్మదిన వేడుకలు






**అడుగడుగునా జననీరాజనం, గజమాల తో ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు ..**

**పెనుకొండ నియోజకవర్గం టీడీపీపార్టీ కార్యాలయం .**

**పెనుగొండ జనవరి 15:** నిరంతర ప్రజా సేవకు రాలు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ గారి జన్మదిన వేడుకలు కూటమి పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది
వేడుకల్లో భాగంగా కూటమి శ్రేణులు కేకు కటింగ్ చేసి తమ ప్రియతమ నాయకురాలుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మొదటగా ఉదయం హిందూపురంలోని సత్యసాయి సేవా సదన్ అనాథ ఆశ్రమం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మంత్రి సవితమ్మ గారు అనంతరం హిందూపూర్ నుంచి పెనుకొండ బయలుదేరుగా గొల్లపల్లి, కెతగాని చెరువు ,చాలుకూరు గుడ్డం నాగేపల్లి, బ్రాహ్మణపల్లి చాలుకూరు, చాకర్లపల్లి మీదుగా సోమందపల్లి కి చేరుకోగా ప్రతి గ్రామంలోనూ ఘన స్వాగతం పలికి కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకురాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం పెనుకొండ నుంచి భారీ ర్యాలీతో పెనుకొండ పార్టీ కార్యాలయంకు చేరగా వేలాదిమంది కూటమి నాయకులు కార్యకర్తలు తన అభిమాన నాయకురాలు మంత్రి సవితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు ,టీడీపీ జనసేన, బీజేపీ, పార్టీ నాయకులు వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## చౌడేశ్వరి అమ్మవారి శత జ్యోతుల మహోత్సవంలో పరిటాల శ్రీరామ్




**ధర్మవరంలో వైభవంగా జ్యోతుల ఉత్సవం**

**పట్టణంలోని అన్ని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయాల్ని దర్శించుకున్న శ్రీరామ్**

**స్వయంగా జ్యోతులు ఎత్తి.. ఊరేగింపులో పాల్గొన్న శ్రీరామ్**

**ధర్మవరం జనవరి 15:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరంలో అశేష భక్త జనసందోహం నడుమ చౌడేశ్వరి అమ్మవారి శత జ్యోతుల మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. మంగళ, బుధవారాల్లో పట్టణంలో జ్యోతుల ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని 29వ వార్డులోని వజ్ర చౌడేశ్వరి అమ్మవారు, 24వ వార్డులోని స్వర్ణకళ చౌడేశ్వరి అమ్మవారు కట్ట, 21వ వార్డులోని దివ్య చౌడేశ్వరి దేవి అమ్మవారు కట్ట, 16వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం, 17వ వార్డులోని విజయ చౌడేశ్వరి అమ్మవారు కట్ట, 5వ వార్డులోని విజయ చౌడేశ్వరి దేవాలయం, 7వ వార్డులోని అభయ చౌడేశ్వరి అమ్మవారు దేవాలయం, 3వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 17వ వార్డులోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కట్ట, 39వ వార్డులోని చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 35వ వార్డులోని రాజ్యలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారి కట్ట, 19వ వార్డులోని మహాలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం, 20వ వార్డులోని చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయం, 20వ వార్డులోని చౌడేశ్వరి దేవి అమ్మవారి కట్ట, 15వ వార్డులోని శాంతకళా దేవి అమ్మవారి దేవాలయాల్లో ఆయన ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున ఆయన అమ్మవారిని దర్శించుకుని స్వయంగా జ్యోతులు ఎత్తారు. పట్టణంలో జరిగిన జ్యోతుల ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. తలపై జ్యోతులు పెట్టుకుని.. అమ్మవారిని కీర్తిస్తూ.. నృత్యాలు చేస్తూ సాగిన ఈ ఊరేగింపు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిమహోత్సవాన్ని శ్రీరామ్ తిలకించారు. అమ్మవారి జ్యోతుల ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలోని చేనేతలకు అంతా మంచి జరిగేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు.....



# తిరుమలలో ఘనంగా పార్వేట ఉత్సవం





**తిరుమల జనవరి 15:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవము బుధవారం ఘనంగా జరిగింది. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామివారు తిరుచ్చిలో వేంచేసారు. వారి వెంట మరో తిరుచ్చిపై శ్రీ కృష్ణస్వామి వేంచేసారు. అనంతరం పార్వేట మండపము నందు పుణ్యాహము, ఆరాధన, నివేదనము జరిగి హారతులు జరిగాయి. అనంతరం ఉభయదారులైన తాళ్ళపాక వారికి, మఠంవారికి మర్యాదలు జరిగాయి. శ్రీ కృష్ణస్వామివారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేపుచేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు.
అంతకు ముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు స్వామివారి సంకీర్తనలు ఆలంపించారు. తరువాత శ్రీ మలయప్ప స్వామివారి తరపున కొందరు అర్చకులు ముందునకు కొంత దూరము పరుగెత్తి మూడుసార్లు ఈటెను విసరడం జరిగింది. ఇంతటితో ఎంతో వేడుకగా జరిగే పార్వేట ఉత్సవము ఘనంగా ముగిసింది. ఈ ఉత్సవంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీఓ లోకనాథం, ముఖ్య అర్చకులు కిరణ్ స్వామి, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదారు బాలసుబ్రమణ్యం ఇతర ఉన్నతాధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యధా రాజా తథా ప్రజా చెప్పేదొకటి జరిగేదొకటి

**యదేచ్ఛగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందాలు, గుండాటలు**

**ముడుపుల తో అందరి నోళ్ళు మూత**

**ఏమీ తెలియనట్టున్న అధికారులు**




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనవరి 15:** సంక్రాంతి కి కోడి పందాలు, గుండాట లు నిర్వహించారంటే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ప్రకటనలు ఇవ్వడం..... ఆపై రాజకీయ నాయకుల ఒత్తిడిలో... జూదరుల ముడుపులో... వెరసి పందాలు జరగడం ఇది ఎప్పుడూ జరిగేదే. ఇప్పుడూ అదే జరిగింది. అనపర్తి, మండపేట పలుప్రాంతంలలో సంక్రాంతి పేరు చెప్పి పలు చోట్ల కోడి పందాల బరులు, గుండాట తదితర నిషేధిత ఆటలు యదేచ్ఛగా జరిగిపోతున్నాయి. కోర్టు ఉత్తర్వులు నేపథ్యం లో రెవిన్యూ, పోలీసు అధికారులు సంక్రాంతికి ముందు ముందస్తు అరెస్టు లని, బైండోవర్ లని అవని ఇవనీ పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేసారు. తీరా సంక్రాంతి వచ్చాక అన్నీ మామూలే. ఎవరికి చేరాల్సినవి వారికి చేరిపోయాయి. పలువురు మీడియా ప్రతినిధులకు సైతం ముడుపులు చేరాయి. నీతిగా ఉండే విలేఖర్లుకి విలువ లేదా? కోర్టు ఉత్తర్వులుకి విలువ లేనట్టేనా? ఇకఅధికారులు మాటలుపై ప్రజలకు నమ్మకం లేనట్టేనా? దీంతో యధా విధిగా ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో కోడి పందాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు సాగిపోతున్నాయి. ఇవన్నీ చూస్తున్న ప్రజలు యధా రాజా తథా ప్రజా అని, ఈ మాత్రం దానికి పోలీసు, రెవిన్యూ అధికారులు ప్రకటనలు ఇవ్వడం దేనికని ప్రజలు నవ్వుకుంటున్నారు.

## గ్రామానికి పారిశుధ్య వ్యర్థలను తరలించే ట్రాక్టర్ ను అందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా జనవరి 15:** పెద్దాడలో పెద్దాడ పంచాయతీ కార్యాలయానికి గ్రామంలోని పారిశుధ్య వ్యర్థలను తరలించే ట్రాక్టర్ ను అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, పెదపూడి మండల NDA నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓపెన్ బ్యాడ్మింటన్ విన్నర్స్ తాడేపల్లి , జీ కొండూరు

**రంగవల్లుల పోటీలతో ముగిసిన మూడు రోజుల సంక్రాంతి సంబరాలు**



**విజయవాడ జనవరి 15 :** సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈడా వేదాద్రి ఇంజనీర్స్ (ఈవీఈ) ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింన్ టోర్నమెంట్‌లో కొత్తూరు తాడేపల్లి, జీ కొండూరు జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో విజేతలుగా నిలిచాయి. సంక్రాంతి పండుగ సమయంలో యువత కోడి పందేలు, జూదానికి దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి 12 ఏళ్లగా ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన బుధవారం ఫైనల్ నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో కొత్తూరు తాడేపల్లికి చెందిన సతీష్, విజయ్‌కుమార్ జంట ప్రథమస్థానం సాధించగా, జీ కొండూరుకు చెందిన శ్రీనివాస్, లక్కీ జోడి రెండో స్థానంలో నిలిచింది. అలాగే జూనియర్స్ విభాగంలో జీ కొండూరుకు చెందిన నవీన్, శంకర్ జోడి ప్రథమస్థానం, కొత్తూరు తాడేపల్లికి చెందిన నవీన్ కుమార్, ప్రేమ్ కుమార్ జోడి రెండోస్థానంలో నిలిచాయి. ఇదిలావుండగా, సంక్రాంతి సంబరాల చివరి రోజున సాంప్రదాయబద్దంగా సంబరాలు నిర్వహించారు. మహిళలకు రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ ఈడా వేదాద్రి, కుటుంబ సభ్యులతోపాటు మిత్రులు కారంపూడి శ్రీనివాసరావు, పలగాని గువయ్య, చనుమోలు రాజి, కోనేరు శ్రీకాంత్, అంకెం విష్ణు చైతన్య విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం వేదాద్రి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలలో యువత నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో బ్యాడ్మింటన్‌లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈవీఈ తరపున ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## రక్తదానం చేయండి..

# ప్రాణదాతలు కండి - ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు





**రాయదుర్గం జనవరి 15:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్బంగా నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో దాతలు విరివిగా పాల్గొనాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గంలోని స్వగృహంలో బుధవారం రాయదుర్గం పట్టణ టిడిపి నాయకులు, వార్డు ఇంచార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అవసరమైన వారికి, ఆపదలో ఉన్నవారికి విశేష వైద్య సేవలు అందిస్తోందన్నారు. తలసీమియా వ్యాధి బాధితులకు, అత్యవసరమైన వారికి రక్తాన్ని అందిస్తూ ఆపదలో ఉన్నవారికి సాయంగా నిలుస్తోందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి యేటా ఎన్టీఆర్ వర్ధంతి సందర్బంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా 30వేల యూనిట్ల రక్తాన్ని దాతల నుండి సేకరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణమంటపంలో ఈనెల 18న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో దాతల నుండి 500 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అందులో 400 యూనిట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ కు, మరో వంద యూనిట్లు బళ్ళారిలోని ప్రభుత్వ వైద్యశాలకు అందిస్తామన్నారు. రాయదుర్గం ప్రాంత వాసులు అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం బళ్ళారికి ఎక్కువగా వెళుతున్నందున బళ్ళారి ఆస్పత్రికి ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఉచిత రక్తదాన శిబిరంలో దాతలు విరివిగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి





- సంక్రాంతి సంబరాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెంకటాపురంలో సాంప్రదాయం ఉట్టి పడేలా ముగ్గుల పోటీలు
- సొంత ఖర్చులతో మహిళలకు బహుమతులు



**అనంతపురం జనవరి 15:** మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని హైటెక్ మోజులో మన సాంప్రదాయాలను నేటితరం మరిచిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ నేటి యువత ముఖ్యంగా మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకొని వాటిని కాపాడాల్సిన గురుతర బాధ్యత వారి పైన ఉందని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అందమైన రంగవల్లులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. మొదటి మూడు స్థానాల విజేతలకు 20నుంచి 15వేల విలువైన సెల్ ఫోన్లను, తర్వాతి మూడు స్థానాల విజేతలకు 2వేల నుంచి ఒక వెయ్యి రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్టీల్ ప్లేట్స్ ను బహుమతిగా పంపిణీ చేశారు. మరోవైపు మద్య పానంతో పాటు ఇతర దుర్వ్యసనాల వల్ల జరిగే అనర్థాలను, వాటి వలన కుటుంబ సభ్యులకు కలిగే ఇబ్బందులను గ్రామస్థులకు ఆమె వివరించారు. గ్రామంలో మహిళలు సరదాగా నృత్యాలు చేయగా.. వారితో ఎమ్మెల్యే సునీత పాదం కలిపారు. ఈ ఉత్సవాలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది....

## ధర్మవరం శ్రీ చౌడేశ్వరి జ్యోతుల ఉత్సవం లో పాల్గొన్న టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్....



**ధర్మవరం జనవరి 15:** శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం సందర్భంగా హెూమగుండం వెలిగించడం కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మరియూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత రంగంలో జ్యోతులు ప్రధానమైనవి అని ఈ కార్యక్రమం విజయ వంతం చేసిన ధర్మవరం చేనేత నేతలు అందరికీ శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గడ్డం శ్రీ నివాసులు, జయశ్రీ, టీడీపీ నాయకులు కమతం కాటమయ్య,పరిసే సుధాకర్, గట్టు గంగాధర్,నీలూరి గణేష్ గుండా పుల్లయ్య, 15 వార్డు టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ధర్మవరం చేనేత కళ ఉట్టి పడేలా చేనేత జ్యోతుల ఉత్సవం నిర్వహించడం విశేషం అన్నారు. ఈ వేడుకలు విజయ వంతం చేయడం లో చేనేత సోదర, సోదరీమణులు అత్యంత ఉత్సాహం తో పాల్గొన్నారని వారు అందరికీ ధర్మవరం టీడీపీ యువ నేత పరిటాల శ్రీ రామ్ అభివందనములు తెలియజేసారు.

## 17 న ధర్మవరం లో ఉచిత గుండె వైద్య శిబిరం





**ధర్మవరం జనవరి 15:** పేద ప్రజల కొరకే ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణము, గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజల కొరకే 17 వతేది స్పందన హాస్పిటల్ లో ఉచిత గుండె నిర్వహిస్తున్నట్లు స్పందన ఆసుపత్రి అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పందన హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కేవలం పేదల కొరకే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో గుండెపోటుతో ఎంతోమంది వయస్సుతో నిమిత్తం లేకుండా మృతి చెందడం జరుగుతోందని తెలిపారు. ఇటువంటి సమయాలలో గుండె పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు అందించుకోవలసిన వైద్య చికిత్సల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అందుకే ఈ ఉచిత గుండె వైద్య శిబిరమును ఈనెల 17వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంలోని సాయి నగర్ లో (బాబా గుడి వద్ద) స్పందన హాస్పిటల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చువారు మాస్కు తప్పనిసరిగా ధరించి రావాలని తెలిపారు. ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, 2 డి ఎకో ఉచితంగా నిర్వహించబడును అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యమును పదిలంగా ఉంచుకోవాలని తెలిపారు.

## ఎస్వీ గోశాలలో ఘనంగా గోపూజ మహోత్సవం



**తిరుమల జనవరి 15:** తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో కనుమ పండుగ సందర్భంగా బుధవారం గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి వేణుగానం, 8 నుండి 9 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వర వేదపాఠశాల విద్యార్థులు వేద పారాయణం జరిపారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ వేణుగోపాల స్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి, తులసి పూజ, గొబ్బెమ్మ వేడుక, గజపూజ, అశ్వపూజ, వృషభ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆతరువాత భక్తులకు శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేశారు . సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు అథితులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం జన్మదిన వేడుకలు ం

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనురు నాగరాజు



**రాయదుర్గం జనవరి 15:** ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాయదుర్గం పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ జి కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ పార్టీలో ఏకధాటిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది బహుజన సమాజ్ పార్టీని దేశంలోనే చైతన్య పరుస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ కోసం పనిచేస్తున్నారు.రాజ్యాధికారం అనేది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీల రాజ్యాధికారంతో బహుజనులు అన్ని రంగాల్లో చైతన్యవంతం అవుతారన్నారు.ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రధాని రేసులలో ఉండడం అనేది చాలా గర్వకారణం అన్నారు. భారతదేశంలోనే అతి పెద్ద మూడవ జాతీయ పార్టీ బీఎస్పీ పార్టీ గా ఉండడం హర్షనీయమన్నారు.

## వైయస్సార్ పార్టీ సెక్రటరీ ఆక్టివిటీ

వంక దారు వెంకటకృష్ణ
పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా
అనంత వెంకట్రామిరెడ్డి కి ధన్యవాదాలు



**అనంతపురం జనవరి 15:** అనంతపురం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తనపై నమ్మకంతో జిల్లా స్థాయి పదవి ఇచ్చినందుకు అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని వంకదారు వెంకటకృష్ణ అన్నారు తనకు పదవి ఇచ్చినందుకు ఈరోజు అనంతపురంలో ఆర్యవైశ్యులతో కలిసి అనంత వెంకట్రామిరెడ్డి జిల్లా అధ్యక్షుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటకృష్ణ వెంట పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు తరలివచ్చారు. పదవి వచ్చినందుకు మాజీ శాసనసభ్యులు మరియు వంకదారువెంకటకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అందరి నాయకులతో కలుపుకొని ముందుకు వెళ్తానని అన్నారు. శ్రీశైలం ఆర్యవైశ్య సత్రం కార్యదర్శి తిరువీధుల జగదీష్ పాత ఊరు ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గోపా మచ్చా మధుసూదన్ పాత ఊరు ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎస్ వి నారాయణ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సత్రశాల మంజునాథ్ వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ తల్లం మురళి 24 వార్డ్ వైయస్సార్సీపి లీడర్లు షబ్బీర్ మరియు వారి మిత్ర బృందం మరియు సత్యనారాయణ స్వామి టెంపుల్ డైరెక్టర్ జయం సుబ్రహ్మణ్యం ప్రకాష్ మరియు ఆర్యవైశ్యులు ప్రముఖ వ్యాపారస్తులు బచ్చు బాబు మరియు అనంతపురం జిల్లా దుర్గా ట్రేడింగ్ మార్కెటింగ్ కమిటీ మాదాలం సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల పరిరక్షణ సమితి యువత రాష్ట్ర కన్వీనర్ గా ఉజ్వల్.

డాక్టర్ పోతుల నాగరాజు రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు



**అనంతపురం జనవరి 15:** రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్, కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించే ప్రక్రియ ను ప్రభుత్వాలు ఆపాలని, ఆ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, రిజర్వేషన్లు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలోను, న్యాయవ్యవస్థ లోను, కేంద్రీయ విద్యా సంస్థలలోనూ నియామాకాలు చేపట్టాలనే డిమాండ్ ను,
చట్ట సభలలోను, స్థానిక సంస్థ లలోనూ, విద్య, ఉద్యోగాలలో BC లకు 33%శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ముస్లిం మైనార్టీ లకు, రిజర్వేషన్లు అమలు చేయాలని, రాష్ట్రం వ్యాప్తంగా యువత ను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడానికి GV.ఉజ్వల్ ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి యువజన విభాగంకు రాష్ట్ర కన్వీనర్ గా నియామక పత్రాన్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS )వ్యవస్థాపకులు పోతుల నాగరాజు అందచేశారు. రాబోవు రోజుల్లో రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని యువతని చైతన్యవంతులు చేసి ఉద్యమంలో తీసుకొస్తామని పోతుల నాగరాజు అన్నారు.

## ధర్మవరం లో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి చేనేత జ్యోతుల మహోత్సవం విజయవంతం!

హర్షం వ్యక్తం చేసిన చేనేత టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ



**ధర్మవరం జనవరి 15:** ధర్మవరం పట్టణ చేనేత నిలయం లో గత రాత్రి రంగ రంగ వైభవంగా జరిగిన జ్యోతుల మహోత్సవం ఘనంగా జరిగిన శుభ సందర్భంగా స్థానిక చేనేత నాయకులు 15 వార్డు టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ మాట్లాడుతూ ఈ వేడుకలు విజయవంతం చేసిన ధర్మవరం చేనేత కార్మికులకు మహిళలకు ఈ సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర వైద్య,ఆరోగ్య,శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్,మరియూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్,మరియూ టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ లకు చేనేత సోదర,సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# పాలకూరతో పాటు ఇవి తినడం మంచిదేనా ?



పాలకూర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. నువ్వులు, చీజ్, పులుపు, చేపలు, టీ వంటి పదార్థాలతో పాలకూర తినడం వల్ల జీర్ణ సమస్యలు, మూత్రపిండ సమస్యలు వంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురవుతాయి. పాలకూరను తినేటప్పుడు ఈ పదార్థాలకు దూరంగా ఉంచాలి. ఈ టిప్స్ పాటించడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండొచ్చు. మన రోజు తినే భోజనంలో పాలకూర, కరివేపాకు, కొత్తిమీర, మెంతికూర వంటి ఆకుకూరలు ఉంటాయి. వీటిలోని పోషకాల వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అన్ని ఆకుకూరలు కంటే కూడా ముఖ్యంగా పాలకూర తినడాన్ని చాలా మంది ఇష్టపడుతారు. ఎందుకంటే ఇది రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. కానీ పాలకూరతో పాటు కొన్ని తినడం మంచిది కాదంటున్నారు. ఈ ఆకు కూర వండటంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి. పాలకూరలో ఐరన్, ప్రోటీన్, విటమిన్ ఏ, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని బలంగా ఉంచడంలో సహాయపడుతాయి. కానీ కొన్ని ఆహార పదార్థాలతో కలిపి పాలకూర తినడం వల్ల అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఒక మంచి ఆహారంగా భావించే పాలకూరను కొన్ని ఆహారాలతో కలిపి తినడం వల్ల శరీరానికి హాని కలిగే అవకాశం ఉంది. ఇలాంటి కొన్ని ఆహార కాంబినేషన్లు ఇప్పుడు చూద్దాం ఎండు నువ్వులతో పాలకూర తినడం వలన జీర్ణకోశ సమస్యలు తలెత్తుతాయి. కడుపులో మంట, మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. ఈ రెండు పదార్థాలు కలిసి శరీరానికి అనుకూలంగా ఉండవు. చీజ్ పాల నుంచి తయారవుతుంది. ఇది ప్రోటీన్, కొవ్వు, క్యాల్షియంతో నిండిన పదార్థం. అయితే దీనికి సహజంగా జీర్ణక్రియకు అవసరమైన ఫైబర్ లేదా ఇతర పదార్థాలు ఉండవు. పాలకూరలో ఐరన్, కాల్షియం, విటమిన్లతో పాటు పలు పోషకాలు ఉంటాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, పాలకూరలో ఉండే కొన్ని ఆక్సాలేట్స్ అనే పదార్థాలు చీజ్‌లో ఉండే కాల్షియంతో రసాయనిక సంబంధాన్ని కలిగి కొందరికి జీర్ణ సమస్యలు కలిగిస్తాయి. దీని వల్ల మీ శరీరం అవసరమైన పోషకాలను తీసుకోలేకపోతుంది. పులుపు పండ్లలో ఉన్న సిట్రిక్ ఆసిడ్ పాలకూరలోని ఐరన్‌తో కలిస్తే.. అది శరీరంలో సరిగ్గా ఉపయోగపడకపోవడంతో శరీరంలో ఆమ్ల స్థాయిలు పెరుగుతాయి. ఈ పరిస్థితి మూత్రపిండాలకు ఒత్తిడి పెడుతుంది. అలాగే వంటి సమస్యలకు దారితీస్తుంది. దీంతో పులుపు పండ్లు, పాలకూరను కలిసి తీసుకోవడం కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అందువల్ల ఈ పండ్లను వేరు వేరు ఆహారంగా తీసుకోవడం మంచిది. చేపలు, పాలకూర కలిపి తినడం వల్ల ఆహార పదార్థాల సమతుల్యతలో అసమతుల్యత ఏర్పడుతుంది, ఎందుకంటే చేపలలో ఉండే ప్రోటీన్లు, పాలకూరలో ఉండే ఐరన్, ఆక్సలేట్స్ ఒకదానితో ఒకటి అనుకూలంగా పనికిరావు. ఇది శరీరంలో కొత్త సమస్యలను కలిగించవచ్చు. టీలో ఉన్న టానిన్స్, పాలిఫెనాల్స్ పాలకూరలోని ఐరన్‌ను శరీరంలో శోషించడంలో అడ్డంకిగా మారుతాయి. ఈ కారణంగా పాలకూర తిన్న తర్వాత టీ తాగడం శరీరానికి ఐరన్ శోషణలో అంతరాయం కలిగిస్తుంది.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?



శరీరంలో కొలెస్ట్రాల్ ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య.. శరీరంలో అధిక కొలెస్ట్రాల్ గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో అధిక కొలెస్ట్రాల్‌ను ముందుగానే గుర్తిస్తే, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు. శరీరంలోని కొన్ని భాగాలలో కనిపించే ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. శరీరంలో కొలెస్ట్రాల్ ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య.. శరీరంలో అధిక కొలెస్ట్రాల్ గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో అధిక కొలెస్ట్రాల్‌ను ముందుగానే గుర్తిస్తే, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు.. అందుకే.. కొలెస్ట్రాల్ పెరుగుదలను సైలెంట్ కిల్లర్ గా పేర్కొంటారు.. అయితే.. మీరు మీ వేలు గోర్ల (గోళ్లు) ను చూడటం ద్వారా మీ శరీరంలో అధిక కొలెస్ట్రాల్‌ను గుర్తించవచ్చు. ముందే.. తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. రక్త ప్రసరణకు ఆటంకం కలిగితే ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.. వాస్తవానికి.. కొలెస్ట్రాల్ రెండు రకాలు ఉంటుంది.. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్.. చెడు కొలెస్ట్రాల్‌ను అంటారు. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. సాధారణంగా శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే లక్షణాలు త్వరగా కనిపించవు.. ఇది రక్త నాళాలలో పేరుకుపోతుంది.. శరీరంలోని కొన్ని భాగాలలో దాని లక్షణాలను చూపుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య.. శరీరంలో అధిక కొలెస్ట్రాల్ గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో అధిక కొలెస్ట్రాల్‌ను ముందుగానే గుర్తిస్తే, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు.. అందుకే.. కొలెస్ట్రాల్ పెరుగుదలను సైలెంట్ కిల్లర్ గా పేర్కొంటారు.. అయితే.. మీరు మీ వేలు గోర్ల (గోళ్లు) ను చూడటం ద్వారా మీ శరీరంలో అధిక కొలెస్ట్రాల్‌ను గుర్తించవచ్చు. ముందే.. తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. రక్త ప్రసరణకు ఆటంకం కలిగితే ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.. వాస్తవానికి.. కొలెస్ట్రాల్ రెండు రకాలు ఉంటుంది.. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్.. చెడు కొలెస్ట్రాల్‌ను %బాణూ% అంటారు. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. సాధారణంగా శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే లక్షణాలు త్వరగా కనిపించవు.. ఇది రక్త నాళాలలో పేరుకుపోతుంది.. శరీరంలోని కొన్ని భాగాలలో దాని లక్షణాలను చూపుతుంది. గోర్లు పసుపు రంగులోకి మారడం: గోర్లపై పసుపు రంగు మచ్చలు ఏర్పడటాన్ని శాంతోమాస్ అంటారు. మీ గోరు ఇలా పసుపు రంగులోకి మారినట్లయితే, మీ శరీరంలో హానికరమైన కొవ్వు పేరుకుపోయినట్లు అర్థం.. గోర్లకు రక్త ప్రసరణ తగ్గితే గోరు పసుపు రంగులోకి మారుతుంది. ఇది సాధారణంగా అధిక %బాణూ% కొలెస్ట్రాల్ ఉన్న వ్యక్తుల లక్షణం. ఈ పసుపు మచ్చలు గోర్లు, మోచేతులు, గోళ్ల మధ్య, కొంతమందిలో ఎడమ లేదా కుడి కాలు మీద కనిపిస్తాయి. గోర్ల రంగు మారడం: గోర్లకు రక్తప్రసరణ సరిగా జరగకపోతే గోళ్లు నీలం రంగులోకి మారుతాయి. గోర్లు నీలం రంగులోకి మారితే రక్తనాళాల్లో సమస్య ఉందనడానికి సంకేతం. కాబట్టి మీ గోర్లు నీలం రంగులోకి మారితే మీ శరీరంలో కొవ్వు పెరిగిందని అర్థం. గోర్లలో నొప్పి: శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడితే గోర్లలో నొప్పి ఉండటంతోపాటు మంట ఉంటుంది. కాబట్టి గోర్లలో నొప్పి వస్తే వైద్యులను సంప్రదించడం మంచిది. కోల్డ్ నెయిల్: కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే, శరీరంలోని అనేక భాగాలకు రక్త ప్రసరణ సక్రమంగా జరగకుండా చేస్తుంది.. తద్వారా, సరైన రక్త ప్రవాహం లేకుండా, వేలు గోర్లు చల్లగా మారుతాయి.. రక్త ప్రసరణ దాదాపుగా ఆగిపోయినప్పుడు, గోర్లు చల్లగా, నిర్జీవంగా మారుతాయి. గోర్లపై నల్లటి గీత: ఈ లక్షణం కొందరిలో కనిపిస్తుంది. గోళ్లపై డార్క్ స్ట్రీక్స్ శరీరంలోని అదనపు కొలెస్ట్రాల్‌కు సంకేతం. దీనినే స్ప్లింటర్ హెమరేజ్ అంటారు. ఈ నల్లటి గీతలు గోర్లపై కనిపిస్తే గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని సూచిస్తుంది.

## ఎండుద్రాక్షను పాలలో నానబెట్టి తింటే అద్భుత ప్రయోజనాలు



ఇది ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇది మహిళల్లో బోలు ఎముకల వ్యాధికి కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షలు డైటరీ ఫైబర్, మంచి మూలం. ఇది గ్లూకోజ్ శోషణ చక్కెర స్పైక్‌లను సమర్థవంతంగా నెమ్మదిస్తుం ది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పొడిబారడం, మొటిమలు, హైపర్పిగ్మెంటేషన్ వంటి అనేక చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్షలో కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇది మహిళల్లో బోలు ఎముకల వ్యాధికి కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షలు డైటరీ ఫైబర్, మంచి మూలం. ఇది గ్లూకోజ్ శోషణ చక్కెర స్పైక్‌లను సమర్థవంతంగా నెమ్మదిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పొడిబారడం, మొటిమలు, హైపర్పిగ్మెంటేషన్ వంటి అనేక చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్న ఎండుద్రాక్షను పాలలో నానబెట్టి తీసుకోవటం వల్ల రెట్టింపు ప్రయోజనాలు ఉన్నాయి. ఎండుద్రాక్షను రాత్రంతా నానబెట్టడం వల్ల అవి మృదువుగా మారుతాయి. ఇది పేగులకు అంటుకునే చిన్న ముక్కలుగా విడదీయడానికి సహాయపడుతుంది. సరైన జీర్ణక్రియ, పేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఎండుద్రాక్ష గుండె ఆరోగ్యానికి అద్భుతంగా పనిచేస్తుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించగలవు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల జీర్ణక్రియ, పోషకాల శోషణను పెంచే గట్ బ్యాక్టీరియా మెరుగుపడుతుంది. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగి ఉన్న ఎండు ద్రాక్షలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. అనారోగ్యకరమైన చిరుతిండి తినాలనే కోరికను తగ్గిస్తాయి. పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు వంటి ముఖ్యమైన బహుళ-పోషకాలు ఇందులో పెద్ద పరిమాణంలో కనిపిస్తాయి. ఐరన్, కాపర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎండుద్రాక్షలో కనిపిస్తాయి. ఇవి మీ మొత్తం ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. ప్రతిరోజూ పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను ఒక నెల పాటు తింటే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనిస్తారు. మలబద్ధకంతో బాధపడుతున్నవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తినటం మంచిది.

## అవిసె గింజలు వీళ్లకు మంచిది కాదు

శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇందుకోసం పోషక విలువలున్న పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. అలాంటిది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కొన్ని ఆహారాలను కూడా అందరూ తినకూడదట. కేవలం కొందరు మాత్రమే తినాలి. అలాంటివాటిలో అవిసె గింజలు కూడా ఉన్నాయి. ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ఇతర పోషకాలు తగినంత మొత్తంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అదే సమయంలో, కొంతమంది వీటిని తినకుండా ఉండాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.జీర్ణ సమస్యలు ఉన్నవారు అవిసె గింజలను తినకూడదు. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం లేదా డయేరియా వంటి సమస్యలు పెరుగుతాయి. మీరు ఇప్పటికే బ్లడ్ థిన్నర్స్ తీసుకుంటుంటే, అవిసె గింజలను తినకుండా ఉండండి. దీన్ని తినడం వల్ల రక్తం పల్చగా మారుతుంది. తినడానికి ముందు వైద్యుడిని సంప్రదించండి. ఫ్లాక్స్ సీడ్స్ తిన్న తర్వాత కొంత మందికి అలర్జీ సమస్యలు మొదలవుతాయి. దీన్ని తీసుకోవడం వల్ల చర్మంపై దద్దుర్లు, దురదలు, వాపులు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడవచ్చు. అవిసె గింజలలో ఫైటోఈస్ట్రోజెన్లు ఉంటాయి. ఇవి హార్మోన్ స్థాయిలను ప్రభావితం చేస్తాయి. గర్భధారణ సమయంలో అవిసె గింజలను తినడానికి ముందు వైద్యుడిని సంప్రదించండి. ఆయుర్వేదం ప్రకారం, అవిసె గింజలు తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇవి వేడిని కలిగిస్తాయి. శరీరంలోని పిత్త, కఫా మూలకాలలో అసమతుల్యతను కలిగిస్తాయి.



అందువల్ల, పొడి, అకాల ముడతలు, పుండ్లు పడడం వంటి చర్మ సమస్యలు రాకుండా ఉండేందుకు మందులా వీటిని మితంగా తీసుకోవాలి. సీడ్ సైక్లింగ్ అని పిలువబడే ఈ అవిసె గింజలను అధికంగా తీసుకోవడం వల్ల హార్మోన్లు అసమతుల్యత ఏర్పడుదుంది.

## బిజినెస్

# రూపాయి ఢమాల్

### డిసెంబర్‌లో నాలుగు నెలల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం




రిటైల్ ద్రవ్యోల్బణం 2024 డిసెంబర్‌లో నాలుగు నెలల కనిష్టం 5.22 శాతానికి తగ్గినట్లు జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఒ) పేర్కొంది. ఇది నవంబర్‌లో 5.5 శాతంగా ఉందని తెలిపింది. ఆహార ద్రవ్యోల్బణం నవంబర్‌లో 9.04 శాతం నుండి డిసెంబర్‌లో 8.4 శాతానికి స్వల్పంగా తగ్గిందని ఎన్ఎస్ఒ సోమవారం ప్రకటించింది. 2024 డిసెంబర్‌లో అఖిల భారత స్థాయిలో సంవత్సరానికి ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్న మొదటి ఐదు వస్తువులు బఠాణీలు (89.12శాతం), బంగాళా దుంపలు (68.23 శాతం), వెల్లుల్లి (58.17శాతం), కొబ్బరి నూనె (45.41 శాతం), కాలీఫ్లవర్ (39.42శాతం) అని ఎన్ఎస్ఒ పేర్కొంది. 2024-25 మూడవ త్రైమాసికంలో భారత వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం సగటున 5.63 శాతంగా ఉంది. గత నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అంచనా వేసిన 5.7 శాతం కన్నా స్వల్పంగా తగ్గినట్లు ఎన్ఎస్ఒ తెలిపింది. నెలవారీ ప్రాతిపదికన, డిసెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) 0.56 శాతం తగ్గింది. వినియోగదారుల ఆహార ధరల సూచీ (సిఎఫ్‌పిఐ) నవంబర్ కన్నా 1.5 శాతం తక్కువగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం కూడా నాలుగు నెలల కనిష్టానికి తగ్గింది. అక్టోబర్‌లో 15 నెలల గరిష్టస్థాయి 10.9 శాతం నుండి డిసెంబర్‌లో క్షీణతను సూచిస్తుంది. కొన్ని కీలకమైన ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరిగాయని పేర్కొంది.

### వారెన్ బఫెట్ వారసుడిగా హువర్డ్ బఫెట్



ప్రపంచ దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్(94) తన వారసుడిని ప్రకటించారు. తన రెండవ కొడుకు హువర్డ్ బఫెట్ తన బెర్క్ షైర్ కంపెనీ బాధ్యతలు చేపట్టబోతున్నట్టు తెలిపారు. వారెన్ బఫెట్ వాల్ స్ట్రీట్ జర్నల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు. తన సంపదలో అధిక మొత్తాన్ని కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఛారిటబుల్ ట్రస్టుకు ఇస్తున్నట్టు తెలిపారు. తన ముగ్గురి పిల్లలకు చాలా కొద్ది మొత్తం మాత్రమే వాటా ఇస్తున్నట్లు వెల్లడించారు. హువర్డ్ బెర్క్ షైర్ బోర్డులో 30 ఏళ్లుగా పని చేశారని అన్నారు. వారెన్ నిర్ణయంపై హువర్డ్ స్పందిస్తూ.. ఈ బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని, దీనికోసమే ఇన్నేళ్ల నుంచి మా తండ్రి నన్ను సిద్ధం చేశారని, ఆయన నేర్పించిన పాఠాలు నాకెంతో విలువైనవి అన్నారు. కాగా ప్రస్తుతం వారెన్ వ్యాపార సామ్రాజ్యం విలువ దాదాపు రూ.86 లక్షల కోట్లు.



భారత కరెన్సీ సరికొత్త జీవనకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. అమెరికన్ డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 66 పైసలు క్షీణించి రూ.86.70 వద్ద ముగిసింది. దాదాపు రెండేళ్లలో రూపాయికిదే అతి పెద్ద క్షీణత. భారత కరెన్సీ సరికొత్త జీవనకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. అమెరికన్ డాలర్‌తో రూపాయి మారకం విలువ సోమవారం ఏకంగా 66 పైసలు క్షీణించి రూ.86.70 వద్ద ముగిసింది. దాదాపు రెండేళ్లలో రూపాయికిదే అతి పెద్ద క్షీణత. డాలర్ క్రమంగా బలపడుతుండటంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతుండటం ఇందుకు ప్రధాన కారణమని ఫారెక్స్ వర్గాలు వెల్లడించాయి. ఈక్విటీల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులను తరలిస్తుండటం కూడా రూపాయిపై ఒత్తిడి పెంచింది. గత శుక్రవారం డాలర్-రూపాయి మారకం విలువ 18 పైసల నష్టంతో రూ.86.04 వద్ద ముగిసింది. దాంతో పోలిస్తే సోమవారం రూపాయి 8 పైసల నష్టంతో రూ.86.12 వద్ద ప్రారంభమైంది. వెంటనే కాస్త కుదురుకుని రూ.86.11 వద్దకు బలపడినప్పటికీ, డాలర్ల కోసం ట్రేడర్లు ఎగబడటంతో ఇంట్రాడేలో నష్టాలు భారీగా పెరిగాయి. చివరికి 66 పైసలు తగ్గి రూ.86.70 వద్ద స్థిరపడింది. 2023 ఫిబ్రవరి 6న నమోదైన 68 పైసల నష్టం తర్వాత రూపాయికిదే అతిపెద్ద పతనం. గత ఏడాది చివరినాటికి రూ.85.52గా ఉన్న మారకం విలువ.. గడిచిన రెండు వారాల్లో 118 పైసలు క్షీణించింది. డాలర్ దెబ్బకు రూపాయి మరింత క్షీణించవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ముమ్ముందు మారకం విలువ రూ.86.25-86.80 శ్రేణిలో కదలాడవచ్చని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ భారీగా క్షీణించినప్పటికీ మన ఎగుమతిదారులకు కలిగే ప్రయోజనం పరిమితమేనని విశ్లేషకులంటున్నారు. మన ఎగుమతిదారులు వస్తు తయారీకి అవసరమైన ముడిసరుకుల కోసం అధికంగా దిగుమతులపైనే ఆధారపడుతుండటం ఇందుకు కారణమన్నారు. రూపా యి పతనం కారణంగా దిగుమతి వ్యయం పెరగడంతో అంతగా ప్రయోజనం లభించడం లేదన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ ఇంజిన్..!




ఇండియన్ రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటూనే ఉంటుంది. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఎన్నో సదుపాయాలను ఏర్పాటు చేస్తుంటుంది. ఇప్పుడు హైడ్రోజన్‌తో నడిచే ఇంజిన్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ఇంజన్‌లో త్వరలో పట్టాలపైకి రానుంది..భారతీయ రైల్వే దేశీయంగా హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్‌ను అభివృద్ధి చేసింది. హైడ్రోజన్‌తో నడిచే రైల్వే ఇంజిన్‌లను తయారు చేయగల శక్తి కలిగిన నాల్గవ దేశం భారతదేశం. అయితే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైల్వే ఇంజిన్‌ను భారతీయ రైల్వే అభివృద్ధి చేసింది. సాధారణంగా హైడ్రోజన్‌తో నడిచే రైలు ఇంజిన్ సామర్థ్యం 500 నుండి 600 హార్స్‌పవర్‌లు. భారతీయ రైల్వే 1,200 హార్స్‌పవర్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది. ఇది కూడా దేశీయంగానే తయారు చేయడం విశేషం. 1,200 హార్స్‌పవర్ ఇంజన్‌తో నడిచే హైడ్రోజన్ రైలు త్వరలో హర్యానాలోని జింద్ - సోనిపట్ రూట్‌లో ట్రయల్స్‌లో నడుస్తుందని భావిస్తున్నారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ఈ విషయాన్ని తెలియజేశారు. దాని ప్రకారం, ఇంజిన్ తయారీ పూర్తయింది. సిస్టమ్ ఇంటిగ్రేషన్ పనులు పురోగతిలో ఉన్నాయి. సాంకేతిక అభివృద్ధి దేశానికి విశ్వాసాన్ని ఇస్తుంది. ముఖ్యంగా దేశీయంగా అభివృద్ధి చెందిన టెక్నాలజీ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. హైడ్రోజన్‌తో నడిచే ఇంజన్‌ను ఈ స్థాయిలో అభివృద్ధి చేయ గలిగితే, ఈ సాంకేతికతను ట్రక్కులు, టగ్‌బోట్‌లు మొదలైన వాటికి వర్తింపజేయవచ్చని మంత్రి అన్నారు. భారతీయ రైల్వే చౌక ప్రయాణానికి ప్రసిద్ధి. వందే భారత్ రైళ్లు కాస్త ఖరీదైనవిగా అనిపిస్తాయి.

## స్పోర్ట్స్

# బయట అనుకునేవన్నీ నిజాలు కావు..
# రిటైర్‌మెంట్‌పై భారత బౌలర్ అశ్విన్



భారత స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియా టూర్‌లో అనూహ్యంగా రిటైర్‌మెంట్ ప్రకటించి అందరికీ షాకిచ్చాడు. అయితే ఆయనకు అవమానం జరగడంవల్లే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. మాజీ క్రికెటర్‌లు, క్రికెట్ విశ్లేషకులు కూడా నెట్టింట తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫేర్‌వెల్ టెస్టు ఆడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వీటన్నింటిపై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించాడు. తన రిటైర్‌మెంట్ గురించి బయట అనుకొనేవన్నీ నిజాలు కాదని, ప్రస్తుత రోజుల్లో ఫ్యాన్ వార్ అనేది ఓ రేంజ్?లో ఉందని వ్యాఖ్యానించాడు. తాను బ్రేక్ కావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, అందుకే ఈ సిరీస్ మధ్యలోనే బయటకి వచ్చేశానని చెప్పారు. తన రిటైర్‌మెంట్ ప్రకటన గురించి బయట రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని, అందులో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడితే బాగుండునన్న మాజీల అభిప్రాయాలపై కూడా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా ఇలాంటి ఫేర్‌వెల్ మ్యాచ్‌లకు తాను అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వనని, అదేమంత ముఖ్యమైన విషయం కాదని అన్నాడు. ఒకవేళ నాకు అలాంటి ఛాన్స్ ఇవ్వాలని స్క్వాడ్‌లోకి తీసుకొని, తర్వాత సమీకరణాల కోసం తుది జట్టు నుంచి తొలగిస్తూ సంతోషంగా ఉండగలనా అని అశ్విన్ ప్రశ్నించాడు. అభిమానుల నోట ఈయన ఇంకా ఎందుకు..? అనే మాట రాకముందే ఆటకు ముగింపు పలకడం మంచిదనుకున్నానని ఆయన చెప్పాడు.

### సెంచరీలతో చెలరేగిన స్మృతి, ప్రతీకా..
### 304 రన్స్ తేడాతో భారత్ భారీ విక్టరీ




రాజ్‌కోట్: భారత మహిళల క్రికెట్ జట్టు వన్డేల్లో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఐర్లాండ్‌తో రాజ్‌కోట్‌లో జరిగిన మూడవ వన్డేలో 304 రన్స్ తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. గతంలో ఐర్లాండ్‌పైనే 2017లో 249 రన్స్ తేడాతో నెగ్గింది ఇండియా. అయితే ఇవాళ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 రన్స్ చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్ సెంచరీలు చెలరేగారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 233 రన్స్ జోడించారు. స్టాండ్ ఇన్ కెప్టెన్ స్మృతి మంధాన.. వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసింది. 70 బంతుల్లోనే ఆమె సెంచరీ కొట్టింది. 80 బంతుల్లో ఆమె 135 రన్స్ చేసింది. మంధాన ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. మరో ఓపెనర్ ప్రతీకా రావల్.. వన్డేల్లో తొలి సెంచరీ చేసింది. 129 బంతుల్లో ఆమె 154 రన్స్ చేసి ఔటైంది. 12 పరుగుల వద్ద మంధాన ఇచ్చిన క్యాచ్‌ను కీపర్ క్రిస్టినా వదిలేసింది.ఇక ఆ తర్వాత స్మృతి తన పవర్ హిట్టింగ్‌తో చెలరేగింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఏ దశలోనే పోరాట స్ఫూర్తిని ప్రదర్శించలేదు. వరుసగా ఆ జట్టు వికెట్లను కోల్పోయింది. ఐర్లాండ్ బ్యాటర్లలో ఫోర్బ్స్ 41, ప్రెండర్‌గాస్ట్ 36 రన్స్ చేశారు.

### ఫెదరర్ రికార్డును బ్రేక్ చేసిన జోకోవిచ్



మెల్‌బోర్న్: టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. ఓపెన్ ఎరాలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడిన ఘనతను జోకోవిచ్ దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు రోజర్ ఫెదరర్ పేరిట ఉన్న రికార్డును అతను బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడవ రౌండ్‌లోకి ప్రవేశించిన జోకోవిచ్ ఈ కొత్త మైలురాయి చేరుకున్నాడు. గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీల్లో ఇప్పటి వరకు జోకోవిచ్ 430 మ్యాచ్‌లను గెలుచుకున్నాడు. ఆ జాబితాలో రోజర్ ఫెదరర్ 429 మ్యాచ్‌లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఆల్‌టైం రికార్డును బ్రేక్ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు జోకోవిచ్ చెప్పాడు. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసిన జోకోవిచ్.. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దూసుకెళ్తున్నాడు. టెన్నిస్‌ను ప్రేమిస్తాను, పోటీలను ప్రేమిస్తాను, ప్రతిసారి బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను, 20 ఏళ్లుగా గ్రాండ్‌స్లామ్ పోటీల్లో ఆడుతున్నానని, ఓడినా..గెలిచినా.. పూర్తిగా ఆటను ఆస్వాదిస్తానన్నాడు.

### చాంపియన్స్ ట్రోఫీ ఓపెనింగ్ సెర్మనీకి రోహిత్ శర్మ !



లాహెూర్: చాంపియన్స్ ట్రోఫీని ఈసారి పాకిస్థాన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ ప్రారంభోత్సవ వేడుక ఫిబ్రవరి 16వ లేదా 17వ తేదీన నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆ ఓపెనింగ్ సెర్మనీ ఈవెంట్‌కు భారత కెప్టెన్ రోహిత్ శర్మ హాజరవుతాడన్న నమ్మకం ఉందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. కెప్టెన్ల ఫోటోషూట్ కోసం ఐసీసీ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నట్లు పీసీబీ తెలిపింది. కరాచీలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి టోర్నీ ప్రారంభంకానున్నది. అయితే ఇండియా తన మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా ఆడనున్నది. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా ఫస్ట్ మ్యాచ్‌లో తలపడనున్నది. ప్రీ టోర్నీ ఈవెంట్లకు హాజరయ్యే కెప్టెన్లు, ఆటగాళ్లు, టీం అధికారులకు వీసా జారీ చేసేందుకు అన్ని క్లియరెన్సులు ఉన్నట్లు పీసీబీ తెలిపింది. దీని ఆధారంగా భారత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా ఆ లిస్టులో ఉన్నట్లు పీసీబీ అధికారి తెలిపారు. వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ ఆధారంగా ఓపెనింగ్ సెర్మనీ తేదీ ఫిక్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# మెగా హీరోకి తప్పని పైరసీ కష్టాలు

## లోకల్ ఛానల్‌లో ప్రసారం అయిన 'గేమ్ ఛేంజర్'


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం చ%ఋుజమష్ట్రవజఱఅవమ్ఖు% అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికీ మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# 50 ఏండ్లు పూర్తి చేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

## నాగార్జున స్పెషల్ వీడియో

టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.






# '90స్ మిడిల్ క్లాస్ బయోపిక్'కి సీక్వెల్

గత ఏడాది చ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం చ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హాసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

# సంక్రాంతి సందర్భంగా విజువల్ వండర్ "కుంభస్థలం" టైటిల్ పోస్టర్ విడుదల !!!

ఏకెఎస్ ఫిలిమ్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం కుంభస్థలం. రాకీ శర్మన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, అజార్ షైక్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ ఘోష్, అర్చన, దివి, బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్, బలగం సంజయ్, చిత్రం శ్రీను, వెంకటేష్ ముమ్మిడి, వినోద్ కుమార్ ఆల్వ, దిల్ రమేష్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. డివైన్ మైతలజికల్ జానర్ లో తెరకెక్కుతున్న కుంభస్థలం సినిమా టైటిల్ పోస్టర్ ను సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేశారు. దాదాపు సగం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఏప్రిల్ లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పుణె, ముంబై, అలీ బాగ్, మహాభళేశ్వర్, హైదరాబాద్ లలో అందమైన లొకేషన్స్ లో ఈ మూవీని షూట్ చెయ్యడం జరిగింది. గ్రాఫిక్స్, యానిమేషన్స్ , వివిఎక్స్ ఈ సినిమాలో ప్రధానంగా హైలెట్ కాబోతున్నాయి. అందుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత అజార్ షేక్ నిర్మిస్తున్నారు. ఎమ్ ఎల్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు శిరీష్ ప్రసాద్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రాకీ శర్మన్ కుంభస్థలం సినిమాను విజువల్ వండర్ గా ఈ మూవీని చిత్రీకరిస్తున్నారు. త్వరలో ఈ మూవీ ఫస్ట్ లుక్ ను త్వరలో విడుదల చేయబోతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఈ సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.





పొంగల్ స్పెషల్..

# రజినీకాంత్ 'జైలర్ 2' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన ఈ టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com